E KABURU - Digital News Paper
E-PAPER

# ఈ-కబురు


@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

హైదరాబాద్ (తేదీ) 17-01-2026 (వారం) శనివారం సంపుటి: 02 || సంచిక: 17|| పేజీలు–6 www.ekaburu.com



స్టార్టప్ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించాలి » 3లో

## దెయ్యాలు హారర్ కథలంటే భయం!



» 5లో

# ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం




- » 2034 వరకు సీఎంగా గ్యారంటీగా ఉంటా
- » గత సీఎం కుటుంబం, రాజకీయాలు, పార్టీ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేశారు
- » 'ప్రజాపాలనలో కొలువుల పండగ'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఈకబురు,హైదరాబాద్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని, ఆ విషయంలో తనకు స్పష్టమైన అవగాహన ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సీఎంగా తాను 2034 వరకు గ్యారంటీగా ఉంటానని, రాష్ట్ర యువతకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించేలా నైపుణ్య శిక్షణ ఇప్పించి తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేనివారికి భూములు, గిరిజనులకు పోడుపట్టాలు ఇచ్చిందని, ప్రస్తుతం భూముల్లేవని... నాణ్యమైన విద్య అందించాలన్నదే తమ ఏకైక లక్ష్యమని వెల్లడించారు. 2014 నుంచి 2023 వరకు రెండుసార్లు సీఎంగా పనిచేసిన వారు కుటుంబ, రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేశారని, ఖాళీలను భర్తీ చేయాలన్న ఆలోచన చేయలేదని ఆరోపించారు. 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో గ్రూప్3 ఉద్యోగాలు పొందిన 1,370 మందికి రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు అందజేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తరువాయి 2లో

# మీకిదే చివరి అవకాశం



## స్పీకర్‌కు సుప్రీం హెచ్చరిక

- » ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం
- » అప్పటివరకు తీసుకున్న చర్యలపై అఫిడవిట్ ఇవ్వాలని నిర్దేశం
- » తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా

ఈకబురు, దిల్లీ: పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు సంబంధించి తుది నిర్ణయం వెలువరించడానికి తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసిన సర్వోన్నత న్యాయస్థానం అప్పటి వరకూ జరిగిన పురోగతిని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. పది మంది ఎమ్మెల్యేలపై తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు నిర్ణయం వెలువరించాలని సుప్రీంకోర్టు చెప్పినా ఆ గడువులోగా తెలంగాణ స్పీకర్ నిర్ణయం వెలువరించకపోవడాన్ని కోర్టు ధిక్కారంగా పరిగణించి ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నవంబరు 10న దాఖలుచేసిన వేర్వేరు పిటిషన్లపై శుక్రవారం విచారించిన జస్టిస్ సంజయ్‌కరోల్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. విచారణ ప్రారంభమైన వెంటనే స్పీకర్ తరపున

తరువాయి 2లో

## ట్రంప్ చేతికి నోబెల్ శాంతి పతకం



**తనకు వచ్చిన బహుమతిని అమెరికా అధ్యక్షుడికి బహూకరించిన మచాడో**

ఈ కబురు, నెట్ కర్క్: వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మచాడో.. తన నోబెల్ శాంతి బహుమతిని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు బహుకరించారు.

» 3లో

# బీజేపీ సేన 'మహా' విజయం

## మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో భారీ గెలుపు.. 29 కార్పొరేషన్లలో 25 చోట్ల విజయం

## ముంబైలో మహాయుతి కూటమి పాగా



ఈ-కబురు,ముంబై, జనవరి 16: మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ, శివసేన, ఎన్సీపీల మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలోని 29 మునిసిపల్ కార్పొరేషన్లకుగాను25 కార్పొరేషన్లను కైవసం చేసుకుంది. గురువారం జరిగిన ఈ ఎన్నికల ఫలితాలను శుక్రవారం ప్రకటించారు. ముఖ్యంగా అత్యంత కీలకమైన బృహన్‌ముంబై మునిసిపల్ కార్పొరేషన్(బీఎంసీ)లో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి శివసేన ఆధిపత్యానికి బీజేపీ గండి కొట్టింది. గత 25 ఏళ్లుగా ఉమ్మడి శివసేననే ఇక్కడ అధికారం చెలాయిస్తూ వచ్చింది. తాజా ఫలితాల్లో ఇక్కడ సొంతంగా మెజారిటీ సాధించకపోయినా, బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. బీజేపీ 88 వార్డులు గెలిచింది.

తరువాయి 3లో


# అట్టహాసంగా.. హాట్ ఎయిర్ బెలూన్ షో



ఈ-కబురు,గోల్కొండ, : హైదరాబాద్ గోల్ఫ్‌క్లబ్‌లో శుక్రవారం హాట్ ఎయిర్ బెలూన్ షో అట్టహాసంగా ప్రారంభమైంది. సంక్రాంతి పండగ పురస్కరించుకుని తెలంగాణ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సెలబ్రేట్ ద స్కై'లో భాగంగా పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రదర్శన ప్రారంభించారు.

2లో

## హరియాణాలో మహిళపై గ్యాంగ్‌రేప్



» 3లో

## ఆర్సీబీ హ్యాట్రిక్

6లో





## స్పీకర్ వ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు కేటీఆర్

ఈ-కబురు, హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలపై వేటు వేయాల్సిన స్పీకర్ వ్యవస్థను.. రాజకీయ ఒత్తిళ్లతో కాంగ్రెస్ పార్టీ దిగజార్చిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో ఆరోపించారు.

2లో

# పైరవీలకు కాదు.. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీకి వెళ్తున్నా..

- నిధులు, అనుమతులకు ఎన్నిసార్లయినా ప్రధానిని కలుస్తా
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు
- నిర్మల్ బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ
- ఆదిలాబాద్ జిల్లాను పారిశ్రామికవాడగా తీర్చిదిద్దుతానని హామీ

**4 కోట్ల మంది తెలంగాణ ప్రజలు నన్ను సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు. వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ప్రధానికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చాం. అడగాల్సిన అనుమతులు అడిగాం. తెచ్చుకోవాల్సినవి కొన్ని తెచ్చుకున్నాం. అడగకుంటే వరంగల్ విమానాశ్రయం వచ్చేదా? గతంలో పాలించినవాళ్లు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రంపై రూ.8.11 లక్షల కోట్ల అప్పుల భారం పడింది. అదే రాష్ట్రానికి ముప్పుగా మారింది. ఉరితాడై ఊపిరి తీస్తోంది.**
**సీఎం రేవంత్**

ఈకబురు,:రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అందుకే మూడు నెలలకోసారి ప్రధానిని కలుస్తున్నానని, పది రోజులకోసారి కేంద్ర మంత్రుల దగ్గరకు వెళ్తున్నాననీ చెప్పారు. మోదీ తనకేమీ బంధువు కాదని, తనతో చుట్టరికమేమీ లేదన్నారు. తానేమీ పైరవీల కోసం దిల్లీకి వెళ్లడం లేదని, వ్యక్తిగత పనుల కోసం వారిని కలవటం లేదని, రాష్ట్రానికి రావాల్సిన అనుమతులు, తేవాల్సిన నిధుల కోసమే కేంద్రంలోని పెద్దలను కలుస్తున్నానని, అది కూడా సహచర మంత్రులతో కలిసే వెళ్తున్నానని పేర్కొన్నారు.



తరువాయి2లో

## పోచారం, కాలె యాదయ్యలపై
# అనర్హత ఫిర్యాదుల డిస్మిస్




ఈ-కబురు,హైదరాబాద్: ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్యలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లు ఆధారాలు లేవని శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, చింతా ప్రభాకర్ చేసిన ఫిర్యాదులను ఆయన డిస్మిస్ చేశారు. ఈ మేరకు సంక్రాంతి పండగ రోజున(15న) అసెంబ్లీలోని తన కార్యాలయంలో స్పీకర్ తీర్పు వెల్లడించారు. ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టుగా ఆధారాలు చూపలేకపోయారని స్పీకర్ తన తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఇద్దరు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు వివరించారు. పిటిషన్లు, రికార్డుల్లో ఉన్న ఆధారాల పరిశీలన.

తరువాయి2లో

## ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు.. పుతిన్, నెతన్యాహు డిస్కషన్

ఈ-కబురు, ఇరాన్‌లో కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఫోన్‌లో చర్చించారు. ఇరాన్‌లోని ప్రస్తుత పరిస్థితి మాత్రమే కాకుండా మొత్తం మిడిల్ ఈస్ట్ దేశాల్లో నెలకొన్న పరిస్థితులపై వీరు చర్చించారు. ఇరాన్‌లో ఉద్రిక్తతను తగ్గించేందుకు రష్యా మధ్యవర్తిత్వం చేసేందుకు సిద్ధంగా ఉందని పుతిన్ నెతన్యాహుకు తెలియజేశారు.



»2లో

# ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

సీఎం మాట్లాడుతూ... ''గత ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను తొలి ప్రాధాన్యంగా తీసుకోలేదు. పదేళ్లు ఓపికపట్టిన అనంతరం వాళ్ల ఉద్యోగాలు తొలగిస్తేనే తమకు ఉద్యోగాలు వస్తాయని యువత నడుం బిగించడంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. ఉమ్మడి రాష్ట్రంలో 2011లో గ్రూప్1 నోటిఫికేషన్ వస్తే 2019లో నియామకాలు పూర్తయ్యాయి. ఆ తర్వాత 510 లక్షల మంది యువత ఏళ్లపాటు ఎదురుచూడాల్సి రావడం కంటే ఘోరం ఏమైనా ఉంటుందా? ప్రజాప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. తెలంగాణపై చిత్తశుద్ధి ఉన్నవారిని సభ్యులుగా నియమించి పరీక్షలు నిర్వహించాం.

**55 రోజుల్లో డీఎస్సీ పూర్తి చేశాం**

డీఎస్సీ నోటిఫికేషన్ నుంచి ఫలితాల వరకు 55 రోజుల్లోనే భర్తీ ప్రక్రియను పూర్తిచేసి 11 వేల మందికి నియామక పత్రాలిచ్చాం. పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, గ్రూప్స్, రవాణా, ఇంజినీరింగ్ ఉద్యోగాల భర్తీని యజ్ఞంలా భావించి తప్పులు దొర్లకుండా పూర్తిచేశాం. గ్రూప్1తో సహా ఇప్పటివరకు 70 వేల మందికి ఉద్యోగపత్రాలిచ్చాం. ఉద్యోగ నియామకపత్రాలు పొందడం అభ్యర్థుల జీవితకాల విజయం. ఇది వేతనం తీసుకునే ఉద్యోగం కాదు... భావోద్వేగం. ఈ భావోద్వేగంతో తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి. మీలో ఎవరైనా తల్లిదండ్రులను సరిగా చూసుకోకుంటే వేతనంలో 15% కోతపెట్టి వారి ఖాతాల్లో వేస్తాం. కొందరికి కూతురు ఏకైక సంతానమున్న కుటుంబాలున్నాయి. వివాహమయ్యాక అత్తగారింటి వెళ్లాక ఒత్తిళ్లు వస్తే నాకు చెప్పండి. మీ వేతనాల్లో 1015% తల్లిదండ్రులకు చేరేలా చేస్తాం.

**కారణాన్ని విశ్లేషించుకోవాలి...**

దేశ తొలి ప్రధాని నెహ్రూ విద్య, నీటిపారుదల రంగాలకు ప్రాధాన్యమిచ్చారు. దేశంలో యూనివర్సిటీలు ప్రారంభించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను చేపట్టి కరవు కాటకాలను, ఆకలిని దూరం చేశారు. ఇప్పుడు తండాలు, గూడేల్లోకి విద్య అందుబాటులోకి వచ్చింది. కానీ నాణ్యమైన విద్యే ప్రధాన సమస్యగా తయారైంది. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 16.5 లక్షల మంది విద్యార్థులే చదువుతుండగా... 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది అభ్యసిస్తున్నారు. దీనికి కారణాన్ని మనమే విశ్లేషించుకోవాలి.

**ఆ స్వప్నం సాకారాన్ని మీరు కళ్లారా చూస్తారు**

దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. తిండికి లోటు లేకున్నా ప్రొటీన్‌ఫుడ్ ఇవ్వలేకపోతున్నాం. దీన్ని అధిగమించాలి. దేశ జనాభాలో 2.5% ఉన్న తెలంగాణ... జీడీపీకి 5.1% అందిస్తోంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధన లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులుగా మీరు ఆ ఆర్థిక వ్యవస్థను కళ్లతో చూస్తారు'' అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ... ప్రభుత్వ శాఖల వారీగా ఖాళీల వివరాలు తెప్పించుకుని భర్తీ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు.

**ఆర్థిక శాఖలోకి ఎక్కువ మంది**
**-సీఎస్ రామకృష్ణారావు**

''గ్రూప్3కి దాదాపు 5.5 లక్షల మంది దరఖాస్తు చేసి, 2.5 లక్షల మంది పరీక్ష రాస్తే... 1,370 మంది ఎంపికయ్యారు. వీరిలో సగం మంది ఆర్థిక శాఖలో చేరనున్నారు. ప్రభుత్వానికి ఆర్థికశాఖ సెంట్రల్ నర్వ్ సిస్టమ్ లాంటిది. ప్రభుత్వానికి రోజుకి రూ.120 కోట్ల ఆదాయం వస్తుంటే అంతే ఖర్చు ఉంటోంది. ఉద్యోగులంతా సమర్థత, ధైర్యంతో పనిచేయాలి. టెక్నాలజీని సక్రమంగా వినియోగించాలి'' అని సీఎస్ రామకృష్ణారావు సూచించారు. అనంతరం గ్రూప్3 విజేతలతో ప్రమాణం చేయించారు.

**పారిశ్రామిక డిమాండ్‌కు... సరఫరాకు మధ్య అంతరం**
**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

రాష్ట్రంలో ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారు. వీరిలో ఎందరికి ఉద్యోగాలు వస్తున్నాయి? చదువుకు తగిన ఉద్యోగాలు వస్తున్నాయా? ఒకవైపు ప్రైవేటు పరిశ్రమలకు కార్మికులు కావాలి. మరోవైపు ఉద్యోగాల్లేక బయట నిరుద్యోగులు తిరుగుతున్నారు. పారిశ్రామిక డిమాండ్... సరఫరాల మధ్య నైపుణ్యాలు లేకపోవడమనే అంతరముంది. దీన్ని అధిగమించి ప్రైవేటులోనూ ఉద్యోగాలు సాధించే బాధ్యత తీసుకుంటా.



# మీకిదే చివరి అవకాశం..



మొదటి పేజీ తరువాయి

సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఇప్పటి వరకు స్పీకర్ ఏడు పిటిషన్లపై నిర్ణయం వెలువరించారని, ఒక పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేశారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. మిగిలిన రెండు పిటిషన్లపై నిర్ణయానికి కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఈ మధ్యకాలంలో స్పీకర్ కంటి శస్త్రచికిత్స కోసం రెండురోజులు ఆసుపత్రిలో ఉన్నారని, శాసనసభ సెక్రటరీ జనరల్ కూడా మారారని ధర్మాసనానికి విన్నవించారు. ఈ నేపథ్యంలో మిగిలిన పిటిషన్లపై నిర్ణయం వెలువరించడానికి 8 వారాల గడువు ఇవ్వాలని కోరారు.

**గడువు తీరిపోయి మూడునెలలైనా చర్యలు లేవు**

ఆ వాదనలను పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు తోసిపుచ్చారు. ''గతంలో మేం దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో ధర్మాసనం నోటీసులు జారీచేస్తూ నిర్దేశించిన గడువులోగా నిర్ణయం వెలువరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దాంతో రెండు వారాల్లోపు నిర్ణయం తీసుకుంటామని వారి తరపు న్యాయవాది హామీ ఇచ్చారు. ఆ గడువు తీరిపోయి మూడునెలలైనా ఇంతవరకూ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. మా పార్టీ నుంచి ఫిరాయించిన ఓ ఎమ్మెల్యే అధికార పార్టీ తరపున ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. అయినప్పటికీ ఆయన ఇప్పటికీ ఎమ్మెల్యేగా కొనసాగుతూ తాను ఇప్పటికీ అదే పార్టీకి చెందిన వ్యక్తినేనని చెబుతున్నారు. ఏమాత్రం విచారణ అవసరం లేకుండా నిర్ణయం వెలువరించాల్సిన ఈ కేసు జోలికి స్పీకర్ ఇప్పటివరకూ పోలేదు. ఇదివరకు అడిగిన 68వారాల గడువు ముగిసినా మళ్లీ ఇప్పుడు గడువు కోరడానికి కొంతైనా న్యాయం ఉండాలి'' అని అన్నారు.

**చివరి అవకాశం ఇస్తున్నామన్న న్యాయమూర్తి..**

అందుకు అభిషేక్ సింఘ్వీ బదులిస్తూ క్రితం సారి కోర్టుకు హామీ ఇచ్చిన ప్రకారం స్పీకర్ ఇప్పటివరకు 7 పిటిషన్లపై నిర్ణయం వెలువరించారన్నారు. ఇరుపక్షాల వాద, ప్రతివాదనలు వినడానికి సమయం పడుతుందన్నారు. అప్పుడు జస్టిస్ ఏజీ మసీహ్ జోక్యం చేసుకుంటూ మీకు కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఇస్తున్నామని, ఆలోపు మొత్తం పూర్తిచేయాలని స్పీకర్ తరపు న్యాయవాదిని ఉద్దేశించి అన్నారు. ఒకవేళ ఆలోపు మీరు పూర్తిచేయకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అప్పుడు అభిషేక్ సింఘ్వీ జోక్యం చేసుకుంటూ 'పరిస్థితులను తెలుసుకొని మళ్లీ మీ ముందుకొస్తాం' అని విజ్ఞప్తి చేయగా..దానికి సమయం అవసరంలేదని జస్టిస్ మసీహ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే చాలా సమయం గడిచిపోయిందని.. ఇప్పుడు చివరి అవకాశం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సింఘ్వీ బదులిస్తూ మరోసారి కోర్టు ముందుకు రావాల్సిన అవసరం లేకుండా 4 వారాల సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. అందుకు అంగీకరించిన ధర్మాసనం ఈ కేసును రెండు వారాలకు వింటామని.. అప్పటి వరకు తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

**స్పీకర్‌పై భాజపా కోర్టు ధిక్కరణ పిటిషన్**

ఇదే అంశానికి సంబంధించి నిర్దిష్ట గడువులోగా నిర్ణయం వెలువరించని తెలంగాణ స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరుతూ భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే.. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేయడంతోపాటు, తాను ఇప్పటికీ కాంగ్రెస్‌లోనే ఉన్నట్లు ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలకు సంబంధించి మీడియాలో వచ్చిన వార్తల వివరాలను ఆయన తన పిటిషన్‌లో పొందుపరిచారు.

# ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు.. పుతిన్, నెతన్యాహు డిస్కషన్



రాజకీయ, దౌత్య మార్గాల ద్వారా అన్ని సంబంధిత దేశాలు పాల్గొనే చర్చలు జరిపితేనే ప్రాంతంలో శాంతి, స్థిరత్వం వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే రష్యా–ఇజ్రాయెల్ మధ్య సంప్రదింపులు, సంబంధాల కొనసాగించాలని ఇరు నేతలు అంగీకరించారు. ఇరాన్‌లో ధరల పెరుగుదల, అధిక ద్రవ్యోల్బణంతో మొదలైన నిరసనలు క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలుగా మారాయి. ఈ నిరసనలపై ప్రభుత్వ అణచివేత చర్యల వల్ల వేలాది మంది అరెస్టు కాగా... వందలాది మరణాలు చోటుచేసుకున్నాయని సమాచారం. ఈ పరిస్థితుల్లో రష్యా ఇరాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగి ఉండటంతో పాటు, ఇజ్రాయెల్‌తో కూడా సంబంధాలు కొనసాగిస్తోంది. అందుకే పుతిన్ మధ్యవర్తిగా వ్యవహరించాలనే ఉద్దేశంతో నెతన్యాహుతో మాట్లాడినట్లు తెలుస్తోంది.

# స్పీకర్ వ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

''గతంలోనూ ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటుపడకుండా అడ్డుపడిన అప్రజాస్వామిక శక్తులే.. ఇవాళ కూడా రాజ్యాంగ విలువలకు నిలువునా పాతరేశాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనకేసుకొస్తున్న రాహుల్, రేవంత్ రాజ్యాంగాన్ని పరిహాసం చేస్తున్నారు. పార్టీ మారినట్టు కళ్ల ముందు సాక్ష్యాలు కనిపిస్తున్నా.. ఆధారాలు లేవనడం పవిత్రమైన శాసనసభను కూడా అవమానించడమే. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపైనే కాదు.. చివరికి అత్యున్నత న్యాయస్థానాలపైనా గౌరవం లేదని మరోసారి తేలిపోయింది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు కర్రుగాల్చి వాతపెట్టడంతో.. ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలకు వెళ్లేందుకు అధికార పార్టీ వెనుకడుగు వేస్తోందని తాజా తీర్పు తేటతెల్లం చేస్తోంది'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

**టీఎస్ ఐపాస్‌కు నీతిఆయోగ్ ప్రశంస**

రాష్ట్రాన్ని పారిశ్రామిక విప్లవానికి కేంద్రంగా మార్చాలన్న సమున్నత సంకల్పంతో.. కేసీఆర్ రూపకల్పన చేసిన 'టీఎస్ ఐపాస్' విధానం దేశంలోనే అత్యుత్తమమైందని సాక్షాత్తూ 'నీతి ఆయోగ్' తాజా నివేదికలో ప్రశంసించడం యావత్ తెలంగాణకు గర్వకారణమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ''కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలోనే దేశానికే పారిశ్రామిక దిక్సూచిగా మార్చడంలో టీఎస్ ఐపాస్ పోషించిన పాత్ర అత్యంత కీలకమని.. జాతీయ స్థాయిలో అందరికీ అనుసరణీయమని కేంద్ర సంస్థ పేర్కొనడం కేసీఆర్ దార్శనికతకు నిలువెత్తు నిదర్శనం. పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న సవాలక్ష ప్రతిబంధకాలను సమూలంగా, శాశ్వతంగా రూపుమాపి సింగిల్ విండో ద్వారా సకల అనుమతులు అందించిన ఘనత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానికే దక్కింది. అత్యంత పారదర్శక పాలసీని రూపకల్పన చేయడమే కాదు.. అదే చిత్తశుద్ధితో దశాబ్ద కాలంపాటు విజయవంతంగా అమలుచేయడం వల్లే.. ఈ ప్రతిష్ఠాత్మక ఫలితాలు, జాతీయస్థాయి గుర్తింపు సాధ్యమైంది'' అని కేటీఆర్ పేర్కొన్నారు



# అట్టహాసంగా.. హాట్ ఎయిర్ బెలూన్ షో

అనంతరం ఆయన బెలూన్‌లో గంటన్నరపాటు విహరించారు. ఆ అనుభవాన్ని మర్చిపోలేని అనుభూతిగా పేర్కొన్నారు. ఈ నెల 18 వరకు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పర్యాటకశాఖ ఇదివరకే బుక్ మై షో ద్వారా టికెట్లు విక్రయించింది. ప్రదర్శనలో భాగంగా చారిత్రక గోల్కొండ సమీపంలోని గోల్ఫ్‌క్లబ్ దగ్గర విదేశాల నుంచి రప్పించిన 18 ఎయిర్ బెలూన్లు ఎగురవేశారు. దిల్లీకి చెందిన స్కై వరల్డ్ బెలూన్ సఫారీ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూకే, స్పెయిన్, ఫ్రాన్స్, బెల్జియం దేశస్థులు బెలూన్ల పైలెట్లు, సహాయకులుగా వ్యవహరించారు. పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు.




## పోచారం, కాలె యాదయ్యలపై
# అనర్హత ఫిర్యాదుల డిస్మిస్



అలాగే సంబంధిత అన్ని పక్షాలకు సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా పూర్తి వాదనలు వినిపించే అవకాశమిచ్చిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగం పదో షెడ్యూల్‌లోని పేరా 6 ప్రకారం.. ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ.. తెలంగాణ శాసనసభ (పార్టీ మార్పు కారణంగా అనర్హత) నియమాలు 1986 ఆధారంగా స్పీకర్ ఈ తీర్పు వెల్లడించారు.

**మరో ముగ్గురిపై నిర్ణయం పెండింగ్‌లో..**

భారత రాష్ట్ర సమితికి చెందిన 10 మంది శాసన సభ్యులు.. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల), ఎం.సంజయ్ (జగిత్యాల), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు), పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ), కాలె యాదయ్య (చేవెళ్ల), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి), ప్రకాష్‌గౌడ్ (రాజేంద్రనగర్), కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్) లు.. కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డా.కల్వకుంట్ల సంజయ్, జగదీశ్‌రెడ్డి, చింత ప్రభాకర్, కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ.. భారత రాష్ట్ర సమితి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు.. ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు ఒకసారి మూడు నెలలు, తర్వాత మరో నాలుగు వారాల గడువు ఇచ్చింది. న్యాయనిపుణులు, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించిన స్పీకర్.. ఆ 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీచేశారు. దానం నాగేందర్ మినహా మిగిలిన 9 మంది తమ వివరణలను సభాపతికి సమర్పించారు. సభాపతి రెండు దశల్లో 8 మందిపై విచారణ పూర్తి చేశారు. గతేడాది డిసెంబరు 17న.. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, టి.ప్రకాష్‌గౌడ్, అరెకపూడి గాంధీలపై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరించగా తాజాగా పోచారం శ్రీనివాసరెడ్డి, కాలె యాదయ్యలపై తీర్పు ప్రకటించారు. ఇప్పటికే విచారణ పూర్తయిన సంజయ్‌పై తీర్పు రిజర్వులో ఉండగా.. కడియం శ్రీహరిపై విచారణ జరపాల్సి ఉంది. స్పీకర్ నోటీసులకు ఇంకా దానం నాగేందర్ సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. తాజాగా సుప్రీంకోర్టు నాలుగు వారాల గడువు ఇవ్వడంతో.. ఆ లోగా ఈ ముగ్గురిపై విచారణ పూర్తి చేసి.. తీర్పు వెల్లడించే అవకాశాలున్నాయి.

# పైరవీలకు కాదు.. రాష్ట్ర ప్రయోజనాల కోసమే దిల్లీకి వెళ్తున్నా..

గతంలో పాలించినవాళ్లు ఆ ప్రయత్నం చేయకపోవటంతోనే కేంద్రం నుంచి రావాల్సిన పథకాలు రాకుండా పోయాయని విమర్శించారు. 'ప్రజాపాలన' ప్రగతిబాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో పర్యటించారు.

తొలుత హెలికాప్టర్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం చనాఖకోర్టా బ్యారేజీ వద్దకు సీఎం చేరుకున్నారు. అక్కడ పంపుహౌస్ ద్వారా ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. నిర్వాసిత రైతులతో కాసేపు మాట్లాడారు. అక్కడి నుంచి నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ చేరుకొని గోదావరి నదిపై నిర్మించిన సదర్మాట్ బ్యారేజీని ప్రారంభించారు. వరద గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. అనంతరం నిర్మల్‌కు చేరుకుని... ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**నిర్మల్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన జనం**

ప్రధాని అనుమతిస్తేనే కేంద్రం నుంచి నిధులు

''దేశ ప్రధాని అనుమతిస్తేనే కేంద్రం నుంచి నిధులు వస్తాయి. రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు వద్ద ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాలంటే అనుమతుల కోసం మహారాష్ట్రలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వానికి చెప్పించడం కోసమే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను కలుస్తున్నా. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఎలాగైతే కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలను కలుస్తున్నామో... రాజకీయాలకతీతంగా భాజపా నాయకులు నిస్సందేహంగా మమ్మల్ని కలవవచ్చు. ఇందులో రాజకీయాలకు తావివ్వకూడదు. చేయగలిగిందేదో చేస్తాం. మనపై విశ్వాసం ఉంచి ఓట్లేసిన ప్రజలకు మేలు జరగాలంటే ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురండి.

**మనోడిని.. మంచోడిని గెలిపించండి**

ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఆ తర్వాత అభివృద్ధే మంత్రంగా పని చేయాలి. మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా మనోళ్లను గెలిపించారు. వచ్చే పుర ఎన్నికల్లోనూ రాజకీయాలకు అతీతంగా 'మనోడిని.. మంచోడి'ని గెలిపించాలి. అలాగే నేతలు తమను గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి.

**భవిష్యత్తు కోసమే ఫ్యూచర్ సిటీ**

400 ఏళ్ల కిందట హైదరాబాద్ నగరాన్ని నిజాం విస్తరించడంతో ఇప్పుడు పర్యాటక కేంద్రంగా, పెట్టుబడుల స్వర్గధామంగా మారింది. నాకెందుకని అనుకొని ఉంటే ఇప్పుడు లక్షల మందికి ఉద్యోగాలు వచ్చి ఉండేవా? హైదరాబాద్ ప్రపంచంతో పోటీపడేలా 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తుంటే నన్ను ప్రతిపక్ష నేత స్థిరాస్తి వ్యాపారి అని విమర్శిస్తున్నారు.

**అతిపెద్ద పారిశ్రామికవాడగా తీర్చిదిద్దుతాం**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అతిపెద్ద పారిశ్రామికవాడగా తీర్చిదిద్దుతాం. ఇందుకు 10 వేల ఎకరాల భూసేకరణ చేయాలని సూచించా. ఆదిలాబాద్ జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఉమ్మడి జిల్లాకు వచ్చే బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తాం. దీనిపై ఫిబ్రవరి మొదటి వారంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహిస్తాం. బాసర ఆర్జీయూకేటీలో నూతన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తాం. నాగోబా జాతర కోసం రూ.22 కోట్లు మంజూరు చేస్తాం. నిర్మల్‌లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేస్తాం. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే పూర్తి చేసి... 2 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తాం. సదర్మాట్ బ్యారేజీకి దివంగత మంత్రి పి.నర్సారెడ్డి, చనాఖకోర్టా బ్యారేజీకి మరో దివంగత మంత్రి చిల్కూరి రాంచంద్రారెడ్డి పేరు ఖరారు చేశాం. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. దాని ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని తీసుకొస్తాం. నిర్మల్ మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌లో లోపాలను సరిచేస్తాం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు... ఇలా సర్వతోముఖాభివృద్ధితో అగ్రభాగాన నిలుపుతాం'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**గోదావరి జలాలపై పోరాటం**
**-ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గోదావరి జలాల పంపకాల్లో రాష్ట్రానికి అన్యాయం జరగకుండా పోరాటం చేస్తామన్నారు. గత పాలకులు చేసిన తప్పిదాలతోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సాగునీటి రంగంలో నిరాదరణకు గురైందని మండిపడ్డారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిర్మల్ బహిరంగ సభకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్సీలు దండె విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్, పాయల్ శంకర్, రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.



# స్టార్టప్ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించాలి

ఈ-కబురు, భారత దేశంలో స్టార్టప్ సంస్థలు తయారీ, డీప్ టెక్నాలజీ రంగాలపై దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ భారత మండపంలో 'స్టార్టప్ ఇండియా' పదో వార్షికోత్సవంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక భవిష్యత్తుకు స్టార్టప్‌లు కీలకమని పేర్కొన్నారు. ఈ రంగంలో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలని.. ఇదే యువత లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. "పదేళ్ల క్రితం దేశంలో 500 అంకుర సంస్థలు ఉంటే, ప్రస్తుతం 2 లక్షల పైనే ఉన్నాయి. 2014లో నాలుగు యూనికార్న్‌లు మాత్రమే ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 125కు చేరుకుంది. ఈ విజయగాథను ప్రపంచం ఆశ్చర్యంతో చూస్తోంది. ఇందులో మహిళల పాత్ర కూడా ఉంది. 45 శాతం స్టార్టప్‌లలో స్త్రీల భాగస్వామ్యం ఉంది. ప్రస్తుత యువత అందరూ నడిచిన సౌకర్యవంతమైన దారుల్లో ప్రయాణించటానికి ఇష్టపడటం లేదు. కొత్త దారులను సృష్టించుకుంటోంది. అందుకోసం సాహసాలు చేస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా మీ వెంట ఉంటుంది. మీ సామర్థ్యాలపై మాకు నమ్మకం ఉంది. మీ ధైర్యం, విశ్వాసమే.. దేశ భవిష్యత్తుకు కీలకం. వచ్చే పదేళ్లలో స్టార్టప్ ట్రెండ్స్‌లలో, సాంకేతికతలో ప్రపంచానికి మనదేశం నాయకత్వం వహించాలి. ఇదే మన లక్ష్యం కావాలి. కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టాలి. ఉదాహరణ కృత్రిమ మేధ (ఏఐ). ఈ ఏఐ విప్లవంలో మనం ఎంత ముందుంటే అంత లాభం. స్వదేశీ ప్రతిభతో భారత సర్వర్లలో ఏఐ రూపకల్పన జరిగేలా కృషి చేస్తున్నాం. సెమీ కండక్టర్లు, డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఇత రంగాల్లోనూ ఇలాంటి కృషి జరుగుతోంది" అని మోదీ పేర్కొన్నారు.



# బీజేపీ సేన 'మహా' విజయం



రెండోస్థానంలో ఉద్ధవ్‌ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నిలిచింది. ఈ పార్టీ 67 చోట్ల విజయం సాధించింది. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 28 వార్డులు గెలిచి మూడో పెద్దపార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 24, మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) 6, ఎన్సీపీ 3, ఎన్సీపీ (ఎస్పీ) 1 చోట, ఇతరులు 10 చోట్ల గెలుపొందారు. దేశ ంలోనే అత్యంత ధనిక కార్పొరేషన్ అయిన బీఎంసీలో 227 వార్డులు ఉన్నాయి. మెజారిటీ మార్కు 114. బీజేపీ, శివసే, ఎన్సీపీలకు వచ్చిన సీట్లు కలిపితే మెజారిటీ మార్కు లభిస్తుంది.. మిగిలిన మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఎక్కువశాతం మహాయుతి కూటమే గెలిచింది. రాష్ట్రవ్యాప్తంగా 2,869 వార్డులు ఉండగా, బీజేపీ 1,440, శివసేన 404, కాంగ్రెస్ 318, శివసేన (యూబీటీ) 156, ఎన్సీపీ 164, ఎన్సీపీ (ఎస్పీ) 36, ఎంఎన్ఎస్ 14, వీబీఏ 15, ఇతరులు 322 చోట్ల గెలిచారు. బీజేపీ గెలుపుపై ప్రధానిమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ ఫలితాలే కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వ పనితీరుకు దక్కిన మద్దుతు అని అన్నారు. కాగా, తమిళనాడు బీజేపీ నేత అన్నామలై బీఎంసీలో ప్రచారం చేసిన మూడు చోట్ల బీజేపీ విజయం సాధించింది.

ఫలితమివ్వని పునరేకీకరణలు

ఈ ఎన్నికల కోసం రెండు ప్రధాన పార్టీల్లోని చీలిక వర్గాలు చేతులు కలిపాయి. 20 ఏళ్ల తర్వాత ఉద్ధవ్ ఠాక్రేతో మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ ఠాక్రే కలిసిపోయారు. అలాగే అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్(ఎన్సీపీ), శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ(ఎస్పీ) వర్గాలు కూడా కలిసిపోయాయి. అయినా, ఎన్నికల్లో వీరు ప్రభావం చూపలేకపోయారు. మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో తమ అభ్యర్థులు 112 మంది గెలిచినట్లు మజ్లిస్ పార్టీ ప్రకటించింది. కాగా, ఈ ఎన్నికల్లో ఈసీ బీజేపీ, శివసేనకు అనుకూలంగా వ్యవహరించిందని రాహుల్‌గాంధీ ఆరోపించారు.

హిందీనా..? ఇది మహారాష్ట్ర భాయ్..!: అమీర్‌ఖాన్

ముంబైలో గురువారం మునిసిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్ ఓటువేసేందుకు ఓ పోలింగ్ కేంద్ర వ ద్ద ఓటర్ల వరుసలో నిలుచోగా.. ఆయనను మీడియా పలకరించింది. దీంతో 'ప్రజలంతా వచ్చి తమ విలువైన ఓటును వినియోగించుకోండి' అని ఆయన మరాఠీలో పిలుపునిచ్చారు. మీడియా ప్రతినిధులు అదే విషయాన్ని హిందీలో చెప్పాలని కోరగా.. 'హిందీలోనా? ఇది మహారాష్ట్ర భాయ్..' అని బదులిచ్చారు. ఈ సందేశం ఢిల్లీలో కూడా ప్రసారం అవుతుందని చెప్పగా.. చివరకు ఆయన ఇంగ్లీష్‌లో తన సందేశాన్ని ఇచ్చారు.

గౌరీలంకేశ్ హత్య కేసు నిందితుడి గెలుపు

**కర్ణాటకకు చెందిన ప్రముఖ జర్నలిస్టు, సామాజిక కార్యకర్త గౌరీలంకేశ్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న శ్రీకాంత్ పంగార్కర్ మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో గెలుపొందాడు. జాల్నా మునిసిపల్ కార్పొరేషన్‌లోని 13వ నంబర్ వార్డులో అతడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశాడు. శుక్రవారం వెల్లడైన ఫలితాల్లో 2,661 ఓట్లు సాధించిన శ్రీకాంత్.. తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి రావ్‌సాహెబ్ ధోల్బేను ఓడించారు. 2017 సెప్టెంబర్ 5న బెంగళూరులోని తన ఇంటిముందే గౌరీ లంకేశ్‌ను దుండగులు కాల్చి చంపారు.**

# ట్రంప్ చేతికి నోబెల్ శాంతి పతకం

**గురువారం వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో భేటీ సందర్భంగా ఆయనకు నోబెల్‌ను ఇచ్చినట్లు మచాడో తెలిపారు. 'వెనెజువెలాకు స్వేచ్ఛను కల్పించటానికి సైద్ధాంతిక మద్దతుతోపాటు అత్యంత కీలకమైన తోడ్పాటునందించిన ట్రంప్ కృషికిగుర్తింపుగా నా దేశ ప్రజల తరపున ఇది నేను వ్యక్తిగతంగా అందిస్తున్నా. అమెరికా, ట్రంప్ చూపిన అసాధారణ ధైర్యాన్ని వెనెజువెలా ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు' అని మచాడో ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనిపై ట్రంప్ ట్రూత్ సోషల్'లో స్పందిస్తూ.. "నేను చేసిన కృషికిగాను మచాడో తనకు వచ్చిన నోబల్ బహుమతిని బహుకరించారు. ఇది పరస్పర గౌరవానికి ఓ అద్భుత ఉదాహరణ. థాంక్‌యూ మరియా" అని పేర్కొన్నారు. మరోవైపు, నోబెల్ శాంతి బహుమతిని అందించే నోబెల్ పీస్ సెంటర్ ఈ వ్యవహారంపై తన వైఖరిని స్పష్టం చేసింది. 'ఒకసారి నోబెల్ బహుమతిని ప్రకటించిన తర్వాత దానిని రద్దు చేయటంగానీ, ఇతరులతో పంచుకోవటంగానీ, ఇతరులకు బదిలీ చేయటంగానీ కుదరదు' అని పేర్కొంది. 'పతకం తన యజమానులను మార్చుకోగలదేమోగానీ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత పేరు (నోబెల్ లారెట్) పేరు మాత్రం మారదు' అని స్పష్టం చేసింది.**



# వేలుపులు ప్రభవించి.. వెలుగులు పంచి



ఈకబురు,అంబాజీపేట : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం జగ్గన్నతోట ప్రభల ఉత్సవం శుక్రవారం కనులపండువగా జరిగింది. 476 ఏళ్ల చరిత్ర గల ఈ ఉత్సవాన్ని ప్రభుత్వం ఈ దఫా రాష్ట్ర పండుగగా గుర్తించడంతో నిర్వాహకులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. కనుమ రోజున ఏకాదశ రుద్రులు ఒకచోట కొలువుదీరడం ఇక్కడి ప్రత్యేకత. రంగురంగుల నూలుతో నయనానందకరంగా ప్రభలను తీర్చిదిద్దారు. శిఖరాన త్రిశూలం, మధ్య భాగంలో మకరతోరణంతో ఉన్న మహారుద్రుడి ఉత్సవ ప్రతిమను తీర్చిదిద్ది, ఓ బల్లపై అధిష్ఠించి, 'అశ్శరభ.. ఆశ్శరభ' అంటూ శరణుఘోష చేస్తూ టన్నుల కొద్దీ బరువున్న ప్రభలను 11 గ్రామాల నుంచి భక్తులు జగ్గన్నతోటకు తీసుకువచ్చారు. గంగలకుర్రు అగ్రహారం, గంగలకుర్రు గ్రామాలకు చెందిన పార్వతీ వీరేశ్వరస్వామి, చెన్నమల్లేశ్వరస్వామి ప్రభలను స్థానిక ఎగువ కౌశిక నదిని దాటించిన సన్నివేశం అద్భుతాన్ని ఆవిష్కరించింది. నిండు ప్రవాహంలో దిగినప్పుడు 150200 మంది యువకులు దిక్కులు పిక్కటిల్లేలా శివనామస్మరణ చేస్తూ ఒక్కో ప్రభను ఒద్దికగా ఒడ్డుకు చేర్చారు. అలాగే వ్యాఘ్రేశ్వరం నుంచి వ్యాఘ్రేశ్వరస్వామి, కె.పెదపూడిమేనకేశ్వరస్వామి, ఇరుసుమండఆనంద రామేశ్వరస్వామి, వక్కలంకకాశీ విశ్వేశ్వరస్వామి, నేదునూరుచెన్నమల్లేశ్వరస్వామి, ముక్కామలరాఘవేశ్వరస్వామి, మొసలపల్లిమధుమానంత భోగేశ్వరస్వామి, పాలగుమ్మిచెన్నమల్లేశ్వరస్వామి, పుల్లేటికుర్రుఅభినవ వ్యాఘ్రేశ్వరస్వామి రూపాలతో ప్రభలను జగ్గన్నతోట తీర్థానికి తీసుకువచ్చారు. రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, ఎంపీలు సానా సతీష్‌బాబు, గంటి హరీష్ మాథుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజశ్వి పొడపాటి హాజరయ్యారు.

# హరియాణాలో మహిళపై గ్యాంగ్‌రేప్



ఈకబురు, న్యూఢిల్లీ, జనవరి 16: హరియాణాలోని బహదూర్‌గఢ్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళ(42)పై ఐదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె ప్రయాణిస్తున్న బస్సును ఫాలో అయి.. తోడుగా ఉన్న బంధువుల నుంచి ఆమెను ఎత్తుకెళ్లి గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. ఈ నెల 12న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహిళ ఉద్యోగం కోసం బాబాయితో కలిసి ఢిల్లీకి వచ్చింది. 12వ తేదీ అర్ధరాత్రి 2 గంటలకు ఢిల్లీలోని పండిట్ శ్రీరామ్ శర్మ మెట్రోస్టేషన్ వద్ద బస్సు నుంచి దిగింది. అక్కడి నుంచి వారిద్దరినీ తీసుకెళ్లేందుకు ఆమెకు వరుసకు సోదరుడయ్యే వ్యక్తి వచ్చాడు. అప్పటివరకు బస్సును ఫాలో అయిన ఐదుగురు.. మహిళను ఆమె బాబాయి, సోదరుడి నుంచి ఎత్తుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. పోలీసులు 8గంటల వ్యవధిలోనే నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

# 'మండలి' సంస్కరణకు చొరవ చూపండి

ఈ కబురు, నెట్ కర్క్ : భద్రతా మండలిని సంస్కరించడానికి బలమైన ప్రపంచ దేశాలు చొరవ చూపాలని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ పిలుపునిచ్చారు. ''ఈరోజు ప్రత్యేక అధికారాలకు అంటిపెట్టుకొని ఉండాలని కోరుకునే దేశాలు రేపు పశ్చాత్తాప పడక తప్పదు'' అని ఆయన హెచ్చరించారు. ''నేటి పరిస్థితులకు అనుగుణంగా వ్యవస్థల్ని సంస్కరించాలి. 1945 నాటి సమస్యా పరిష్కార వేదికలు 2026 నాటి సమస్యలకు సమాధానం చూపలేవు'' అని ఆయన గురువారం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ పేర్కొన్నారు. సమకాలిక వాస్తవికతలకు అనుగుణంగా ప్రపంచ వ్యవస్థల సంస్కరణ జరగాలని ఆయన నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల ప్రపంచ స్థూల దేశీయోత్పత్తి వాటా తగ్గిపోతుండటంతో వాటి ఆర్థిక వ్యవస్థలు రోజు రోజుకూ కుంగిపోతున్నాయని, వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థలు అంతకంతకూ బలోపేతం అవుతున్నాయని ఆయన అన్నారు. దక్షిణార్ధగోళంలోని దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్యం, ఉత్తరార్ధగోళంలోని దేశాల మధ్య సాగుతున్న వాణిజ్యాన్ని మించిపోతోందన్నారు. కొన్ని దేశాలు అంతర్జాతీయ న్యాయసూత్రాల్లో తమకు నచ్చిన, అనుకూలమైన వాటిని పాటిస్తూ మిగిలిన వాటిని ఉల్లంఘిస్తున్నాయని, ఇది ప్రమాదకరమైన పరిస్థితికి దారి తీస్తుందని గుటెరస్ హెచ్చరించారు. గుటెరస్ పదవీకాలం 2026 సంవత్సరంలో ముగుస్తున్న దరిమిలా.. ఈ సంవత్సరంలోని ప్రతిదినం ఫలవంతం అయ్యేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో వివాదాలు, తమను ఎవరూ ఏమీ చేయలేరన్న భావన, అసమానత్వం, ఎప్పుడేం జరుగుతుందో తెలియని అనిశ్చిత పరిస్థితి ప్రబలిపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సంవత్సరం డిసెంబరు 31తో గుటెరస్ పదవీ కాలం ముగియనుంది.



# గడువు ముగిసిన మున్సిపాలిటీలకే ఎన్నికలు



ఈకబురు,ఖమ్మం: పాలకవర్గం గడువు పూర్తయిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, గడువు ముగియని ఖమ్మంలాంటి కార్పొరేషన్లకు ఇప్పుడే ఎన్నికలు జరగవని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో రూ.362 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పూర్తయిన నిర్మాణాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈ నెల 18న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారని వెల్లడించారు. ఈ మేరకు సీఎం పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, అధికారులతో కలిసి మంత్రి శుక్రవారం ఏదులాపురం పురపాలిక పరిధిలోని మద్దులపల్లిలో పరిశీలించారు. జిల్లా అధికార యంత్రాంగంతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల ప్రచారంతో పాటు ఆ జిల్లా పరిస్థితులపై నాయకులతో చర్చించే కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా పాలేరు నియోజకవర్గానికి రానున్నారని తెలిపారు. తొలుత మద్దులపల్లిలో నిర్మించిన నర్సింగ్ కళాశాల, వ్యవసాయ మార్కెట్ ప్రారంభోత్సవం, మున్నేరు వాగుపాలేరు జలాశయం లింక్ కెనాల్, కూసుమంచిలో వంద పడకగదుల ఆసుపత్రి భవనం, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల భవన సముదాయానికి సీఎం శంకుస్థాపన చేస్తారని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని 6 పురపాలికలు, కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో వార్డుస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశంలో పాల్గొంటారన్నారు. అనంతరం సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభలో పాల్గొని మేడారంలో ఆదివాసుల ఆరాధ్య దైవం సమ్మక్కసారలమ్మ సన్నిధిలో నిర్వహించనున్న మంత్రివర్గ సమావేశానికి వెళ్తారని తెలిపారు. కుంభమేళాను మరిపించేలా మేడారం జాతరను అద్భుతంగా జరపనున్నామని, గిరిజన పూజారుల సూచనలతో నాడు కాకతీయుల తరహాలో శాశ్వతంగా ఉండేలా నిర్మించిన గద్దెల ప్రాకారాలు, కట్టడాలను సోమవారం ఉదయం సీఎం ప్రారంభిస్తారని వివరించారు.

## పరమానందభరితం..
# రామయ్య విశ్వరూప దర్శనం

ఈకబురు,భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కొనసాగిన విశ్వరూప సేవ భక్తులను పరమానందభరితులను చేసింది. వైకుంఠ ఏకాదశికి పదిహేను రోజుల తర్వాత వచ్చిన బహుళ ద్వాదశి సందర్భంగా దేవస్థానంలో ఈ క్రతువు నిర్వహించారు. రామయ్యతో పాటు అనుబంధ కోవెలల్లో మూర్తులు నిత్య కల్యాణ మండపం వద్దకు వేంచేసి పూజలు అందుకున్నారు. వేద మంత్రోచ్చారణ మధ్య స్వర్ణ పుష్పాలతో నామార్చన చేశారు. ముక్కోటి ఏకాదశి తరహాలో దేవతలంతా ఒకేచోట కనిపించడంతో ఈ వేడుకను కనులారా వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు.



# రిలయన్స్ లాభం రూ.18,645 కోట్లు..

## జియో ప్రాఫిట్ 11%జంప్




దేశంలోనే అతి విలువైన కంపెనీ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ శుక్రవారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికానికి (Q3 results) గానూ రూ.18,645 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.18,540 కోట్లుగా ఉంది. రిటైల్ వ్యాపారంలోని బలహీనత ఇతర వ్యాపారాల లాభాలను భర్తీ చేయడంతో నికర లాభం ఫ్లాట్‌గా నమోదైంది. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ కారణంగా రిటైల్ వ్యాపారం ఆదాయంలో నిరుత్సాహకర ఆదాయ వృద్ధి కనిపించింది. అదే సమయంలో ఇంధన, డిజిటల్ వ్యాపారాలు రాణించాయి. సమీక్షా త్రైమాసికంలో కార్యకాలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.2.43 లక్షల కోట్ల నుంచి రూ.2.69 లక్షల కోట్లకు పెరిగినట్లు రిలయన్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్ఈలో రిలయన్స్ షేరు 0.15 శాతం లాభంతో రూ.1,461 వద్ద ముగిసింది.

**--రాణించిన జియో.....** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన టెలికాం విభాగమైన రిలయన్స్ జియో త్రైమాసిక ఫలితాల్లో దుమ్ములేపింది. క్యూ3లో 11.3 శాతం వృద్ధితో రూ.7,629 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. సబ్‌స్క్రైబర్ల బేస్, యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం పెరగడంతో లాభంలో వృద్ధి నమోదైంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఆదాయం సైతం రూ.12.7 శాతం వృద్ధితో రూ.37,262 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో ఈ మొత్తం రూ.33,074 కోట్లుగా ఉంది. టెలికాం ఆదాయాలను కొలిచేందుకు సూచీగా పరిగణించే ARPU (ఒక యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం) 5.1 శాతం వృద్ధితో రూ.213.7కి పెరిగింది. అంతకుముందు ఏడాది ఇది రూ.203గా ఉంది.

# 800+సిబిల్ స్కోరు కొందరికే.. ఎందుకిలా?




మంచి క్రెడిట్ స్కోరు ఉంటే తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. రుణ దరఖాస్తులు త్వరగా ఆమోదం పొందుతాయి. రుణాల విషయంలో బ్యాంకులు/ఆర్థిక సంస్థలతో వడ్డీ విషయంలో బేరమాడొచ్చు. క్రెడిట్ స్కోరు 800+ ఉంటే దీర్ఘకాలంలో వడ్డీరేట్లపై పెద్దఎత్తున ఆదా చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. కానీ, సిబిల్ స్కోరు 800కు పైబడి ఉన్నవారి సంఖ్య తక్కువే. దీనికి కారణమేంటి? మరి ఈ స్కోరును ఎలా సాధించాలి? చాలామంది సిబిల్ స్కోరు, క్రెడిట్ స్కోరు ఒకటే అనుకొని పొరబడుతుంటారు. వాస్తవానికి క్రెడిట్ స్కోరును జారీ చేయడానికి వివిధ క్రెడిట్ బ్యూరోలు ఉన్నాయి. ఈక్విఫాక్స్, ఎక్స్‌పీరియన్, సీఆర్ఐఎఫ్ హైమార్క్ వంటి సంస్థలు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాయి. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ కూడా అందులో ఒకటి. కానీ, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఎక్కువగా సిబిల్‌నే ప్రామాణికంగా తీసుకుంటాయి. దీంతో క్రెడిట్ స్కోరు అనే పదానికి సిబిల్ ప్రత్యామ్నాయంగా మారింది.

**--పరిమిత సంఖ్యలోనే....** సిబిల్ స్కోరు రేంజ్ 300 నుంచి 900 వరకు ఉంటుంది. 800 కంటే ఎక్కువ సిబిల్‌స్కోరు ఉన్నవారు ఎక్సలెంట్ కేటగిరీ కిందకు వస్తారు. కానీ, 800, అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోరు ఉన్నవారు 1020 శాతం మధ్యే ఉంటారనేది అంచనా. ఎక్కువమంది 700750, 750 800 రేంజ్‌లో ఉంటారు. పేమెంట్ హిస్టరీ, క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో, క్రెడిట్ హిస్టరీ లెంగ్త్ వంటి అంశాలు స్కోరును ప్రభావితం చేస్తాయి. ఇందులో ఏ ఒక్క విషయంలో తప్పటడుగు పడినా 800 స్కోరు చేరుకోవడం కష్టం. దేశంలో ఇప్పటికీ క్రెడిట్ స్కోరు లేనివారు చాలామందే ఉన్నారు. మరోవైపు దీర్ఘకాలంలో క్రెడిట్ హిస్టరీ లేకపోవడం, వ్యక్తిగత కారణాలతో చెల్లింపులు సకాలంలో చేయకపోవడం వంటివి చాలామందిని 800+ స్కోర్‌కు దూరం చేస్తున్నాయి. కేవలం సంపన్నులు, ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఉన్నవాళ్లు మాత్రమే మెరుగైన క్రెడిట్ స్కోరును సాధిస్తున్నారు.

**--800 స్కోరు అందుకోలేమా? ..;** ఆన్‌టైమ్ చెల్లింపులు: క్రెడిట్ స్కోరు పెరగాలంటే క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు, ఇతర రుణాలను సకాలంలో చెల్లించాలి. క్రెడిట్ స్కోరు గణనలో పేమెంట్ హిస్టరీ ప్రభావం 30 నుంచి 35 శాతంగా ఉంటుందని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు. కాబట్టి మెరుగైన క్రెడిట్ స్కోరు కోసం చెల్లింపులు ఆలస్యం కాకుండా చూసుకోవాలి.. క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో: మీకున్న రుణ పరిమితిలో ఎంత మేర వాడుకున్నామో తెలిపేదే క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో (CUR). అధిక సీయూఆర్ రేషియో క్రెడిట్ స్కోర్‌ని తగ్గిస్తుంది. కాబట్టి ఎప్పుడూ ఈ రేషియో 30 శాతానికి మించకుండా చూసుకోవాలి. ఇది ఎంత తక్కువ ఉంటే అంత మంచిది. క్రెడిట్ స్కోర్‌లో సీయూఆర్ రేషియో ప్రభావం 2530 శాతం వరకు ఉంటుంది.

**---క్రెడిట్ హిస్టరీ.....:** మీ రుణ చరిత్ర, క్రెడిట్ స్కోరు స్థిరంగా కొనసాగాలంటే.. పాత బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డులను నిర్వహించడమే మంచిది. పాత కార్డులను రద్దు చేసుకొనే విషయంలో ఆచితూచి వ్యవహరించండి. క్రెడిట్ స్కోరులో హిస్టరీ ప్రభావం దాదాపు 15 శాతంగా ఉంటుంది.

**---క్రెడిట్ మిక్స్......:** రుణాల్లో హామీ లేనివి, హామీతో కూడిన రుణాలుంటాయి. గృహ, వాహన, బంగారం రుణాలు హామీ రుణాలుగా వ్యవహరిస్తారు. వీటిని సురక్షిత రుణాలు అని కూడా పేర్కొంటారు. క్రెడిట్ కార్డు, పర్సనల్ లోన్, స్టూడెంట్ లోన్ వంటివి అసురక్షిత రుణాలుగా పేర్కొంటారు. ఈ రెండు తరహా రుణాలు ఉన్నప్పుడే స్కోరు పెరిగేందుకు వీలవుతుంది. క్రెడిట్ స్కోర్ లెక్కించేటప్పుడు క్రెడిట్ మిక్స్ ప్రభావం 1015 శాతం ఉంటుంది. ఎంక్వైరీలు వద్దు: మీరు రుణం కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ మీ క్రెడిట్ యోగ్యతను చెక్ చేయడానికి రుణ సంస్థ మీ క్రెడిట్ నివేదిక కోసం ఎంక్వైరీ చేస్తుంది. తక్కువ సమయంలో ఎక్కువసార్లు రుణానికి ప్రయత్నిస్తే.. మిమ్మల్ని ఆర్థిక సమస్యలు ఉన్న వ్యక్తిగా, క్రెడిట్ కోసం తాపత్రయం పడే వ్యక్తిగా బ్యాంకులు పరిగణిస్తాయి. కాబట్టి రుణం కోసం అనేక రుణ సంస్థల్లో దరఖాస్తు చేయకుండా అన్ని అంశాలను పరిశీలించి ఒకే సంస్థను ఆశ్రయించడం మంచిది.

**రుణ సెటిల్‌మెంట్....:** రుణ సెటిల్‌మెంట్ అంటే... బ్యాంకు రుణ మొత్తంలో కొంత భాగాన్ని తగ్గించి రుణగ్రహీతతో సెటిల్‌మెంట్ చేసుకుంటుంది. రుణంలో కొంత భాగం చెల్లించాల్సిన అవసరం లేదు కాబట్టి, ఇది రుణగ్రహీతకు ఆకర్షణీయంగా కనిపించొచ్చు. కానీ, ఇది మీ క్రెడిట్ స్కోరును తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఒకవేళ 800+ క్రెడిట్ స్కోరు సాధించడం మీ లక్ష్యమైతే ఎట్టి పరిస్థితుల్లోనూ సెటిల్‌మెంట్ జోలికెళ్లొద్దు.

**---క్రెడిట్ రిపోర్ట్.....** ఆర్థిక చరిత్రను ప్రతిబింబించే అద్దం లాంటిది. మీ క్రెడిట్ రిపోర్ట్‌లో పొరపాట్లు, వ్యత్యాసాలు మీకు సంబంధం లేకుండా జరిగినా మీకే ఇబ్బంది. క్రెడిట్ నివేదికలో రుణ మొత్తం, చెల్లింపుల తేదీలు, బకాయి మొత్తం మొదలైనవి ఉంటాయి. ఒకవేళ మీ క్రెడిట్ నివేదికలో లోన్ రీపేమెంట్ వివరాలు సరిగ్గా నమోదు కాకపోతే.. ఇది మీ క్రెడిట్ స్కోరును తగ్గించే అవకాశం ఉంది. కాబట్టి క్రెడిట్ రిపోర్టును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.

# ఏప్రిల్ నుంచి యూపీఐ ద్వారా EPF విత్‌డ్రా




యూపీఐ ద్వారా ఈపీఎఫ్‌ను (EPF) విత్‌డ్రా చేసుకునే సదుపాయం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చందాదారులకు అందుబాటులోకి రానుంది. యూపీఐ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాలోకి పీఎఫ్ మొత్తాన్ని బదిలీ చేసుకునే విధానం అమల్లోకి వస్తుందని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం చందాదారులు పీఎఫ్ విత్‌డ్రాకు క్లెయిమ్ ఫారాలు సమర్పించి రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్త విధానంలో క్షణాల్లో నగదును విత్‌డ్రా చేసుకునే సదుపాయం అందుబాటులోకి రానుంది. పీఎఫ్ మొత్తంలో కొంత భాగాన్ని మినహాయించి.. మిగిలిన నగదును విత్‌డ్రాకు అందుబాటులో ఉంచుతారు. ఈపీఎఫ్ ఖాతాకు సీడ్ అయిన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎంత నగదు ఉపసంహరించుకోవచ్చో చూసుకోవచ్చు. యూపీఐ పిన్ ఎంటర్ చేసి ఆ నగదును బ్యాంక్ ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేయొచ్చని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఒకసారి బ్యాంకు ఖాతాలోకి వచ్చాక యూపీఐ ద్వారా నగదును తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. లేదంటే డెబిట్‌కార్డును ఉపయోగించి ఏటీఎం ద్వారా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ విధానం సజావుగా అమలు చేయడానికి గానూ సాఫ్ట్‌వేర్ సమస్యలను తొలగించడంపై ఈపీఎఫ్ఓ దృష్టి సారించిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే పీఎఫ్ మొత్తాలను ఉపసంహరించేందుకు సంబంధించి ఈపీఎఫ్ఓ పలు మార్పులు చేపట్టింది. ఆటో సెటిల్‌మెంట్ లిమిట్‌ను రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. దీనివల్ల మానవ ప్రమేయం లేకుండా కేవలం 3 రోజుల్లోనే నగదు ఖాతాకు చేరుతోంది. దీంతో పాటు పాక్షిక ఉపసంహరణలకు సంబంధించి గతంలో ఉన్న 13 రకాల సంక్లిష్ట నిబంధనలను సరళీకృతం చేశారు. అత్యవసర (అనారోగ్యం, విద్య, వివాహం), ఇంటికి సంబంధించిన అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు అనే 3 విభాగాలుగా వర్గీకరించారు. ఈ కేటగిరీల కింద అర్హత కలిగిన బ్యాలెన్స్‌లో (కనీస నిల్వ అనంతరం) 100 శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. 25 శాతం మొత్తాన్ని కనీస నిల్వగా ఈపీఎఫ్‌వో నిర్ణయించింది. ఈ కనీస మొత్తం (25 శాతం) మినహాయించగా.. మిగతా 75 శాతం నుంచి అనుమతించిన క్లెయిమ్‌ల సంఖ్య మేరకు నగదు ఉపసంహరణ చేసుకోవచ్చు.

# స్మార్ట్ ఫోన్, టీవీ, ల్యాప్‌టాప్ ధరలకు త్వరలో రెక్కలు



బ స్మార్ట్‌ఫోన్, టీవీ, ల్యాప్‌టాప్ కొనే ఆలోచన ఉందా? అయితే మీ జేబులో బరువు కాస్త పెంచండి. రాబోయే రెండు నెలల్లో వీటి ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ ధరలు పెరిగాయి. టీవీ బ్రాండ్లు సైతం ధరలు పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థల నుంచి మెమొరీ చిప్స్‌కు ఎనలేని డిమాండే ఈ పరిస్థితి కారణం. గత త్రైమాసికంలో మెమొరీ చిప్స్ ధరలు ఏకంగా 50 శాతం మేరకు పెరగ్గా.. జనవరిమార్చి త్రైమాసికంలో మరో 4050 శాతం పెంపు ఉంటుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏప్రిల్‌జూన్‌లో మరో 20 శాతం వరకు పెరగొచ్చని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో వివో, నథింగ్ వంటి సంస్థలు తమ స్మార్ట్‌ఫోన్ ధరలను రూ.3 నుంచి రూ.5 వేల వరకు పెంచాయి. శాంసంగ్ వంటి కంపెనీలు పరోక్షంగా ఖర్చులు తగ్గించుకోవడానికి క్యాష్‌బ్యాక్‌లు, డిస్కౌంట్లను నిలిపివేశాయి. మెమొరీ ధరలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఆ మేరకు ధరల పెంపు చేపట్టొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. తాము లాంచ్ చేయబోయే మోడళ్ల ధరలను పెంచనున్నట్లు నథింగ్ సీఈఓ కార్ల్ పై ఇప్పటికే స్పష్టంచేశారు. మరిన్ని బ్రాండ్లు ఇదే బాటలో నడవనున్నాయి. నవంబర్ డిసెంబర్ నెలల్లో స్మార్ట్‌ఫోన్ ధరలు కనిష్ఠంగా 3 శాతం.. గరిష్ఠంగా 21 శాతం మేర పెరిగాయి. రాబోయే రోజుల్లో మరో 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ పేర్కొంది.

**ఒక్క స్మార్ట్‌ఫోన్లే కాదు..** టీవీలదీ అదే పరిస్థితి. తాము ఆర్డర్ చేసే మెమొరీ చిప్స్‌లో కేవలం పదో వంతు మాత్రమే తమకు అందుతున్నాయని కోడక్, థామ్సన్ వంటి బ్రాండ్లపై టీవీలను విక్రయించే సూపర్ ప్లాస్ట్రోనిక్స్ సంస్థ పేర్కొంది. మెమొరీ చిప్స్ కొరతను ఈ పరిస్థితి తెలియజేస్తోంది. ఇప్పటికే టీవీల ధరలు పెంచామని, ఫిబ్రవరిలో మరో 4 శాతం మేర పెంచాలనుకుంటున్నట్లు ఆ కంపెనీ సీఈఓ అవనీత్ సింగ్ 'ఎకనమిక్ టైమ్స్'కు వెల్లడించారు. ల్యాప్‌టాప్ ధరలు ఇప్పటికే 58 శాతం మేర పెరగ్గా.. మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# వాకీ టాకీ విక్రయాలు..

## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషోకు జరిమానా



చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈకామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ (CCPA) సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈకామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0446.2 MHz బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్ , అమెజాన్ , మీషో , జియో మార్ట్ తదితర ఈకామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు CCPA తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున ఫైన్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.

# స్మార్ట్‌ఫోన్ ప్రియులకు ధరల షాక్..

## బాంబు పేల్చిన నథింగ్ సీఈఓ




ఒకప్పుడు రూ.10వేల ధరలో 10 ఎంపీ కెమెరా.. 2 జీబీ ర్యామ్‌తో స్మార్ట్‌ఫోనంటే గొప్ప విషయం. ఇప్పుడు అదే రూ.10వేల ధరలో 50 ఎంపీ కెమెరా, 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో ఫోన్లు వచ్చేస్తున్నాయి. పైగా డిస్‌ప్లే సైతం మెరుగవుతోంది. కొత్త ఫీచర్లు యాడ్ అవుతున్నాయి. హార్డ్‌వేర్ ధరలు ఏటికేడు తగ్గుతుండడంతో ధరలు పెంచకుండా మెరుగైన ఫీచర్లతో స్మార్ట్‌ఫోన్లను అందిస్తూ వస్తున్నాయి కంపెనీలు. ఈ పరిస్థితి ఇకపై ఉండకపోవచ్చు అంటున్నారు నథింగ్ సీఈఓ కార్ల్ పై. 2026లో మునుపటిలా తక్కువ ధరకే స్మార్ట్‌ఫోన్‌లు లభించే అవకాశం ఉండబోదని, మెరుగైన స్పెసిఫికేషన్స్‌తో స్మార్ట్‌ఫోన్ కావాలంటే అధిక ధర చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందుకు గల కారణాలను వివరించారు. ''గడిచిన 15 ఏళ్లుగా స్మార్ట్‌ఫోన్ ఇండస్ట్రీలో ఒకే ట్రెండ్ కొనసాగుతూ వచ్చింది. మెమొరీ, డిస్‌ప్లే ధరలు ఏటికేడు తగ్గుతుండడంతో ధరలు పెంచకుండానే మెరుగైన స్పెసిఫికేషన్లతో స్మార్ట్‌ఫోన్లు వచ్చాయి. 2026లో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. మెమొరీ ధరలు ఊహించని విధంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా ఏఐ కంపెనీల నుంచి అనుకోని పోటీ ఎదురైంది. దీంతో స్మార్ట్‌ఫోన్లలో ఉపయోగించే చిప్స్‌కు డిమాండ్ ఏర్పడింది. ఏఐ కంపెనీలు మెమొరీ ఉత్పత్తి చేసే కంపెనీలతో లాంగ్ టర్మ్ కాంట్రాక్టులు కుదుర్చుకున్నాయి. ఫలితంగా మెమొరీ ధరలు గతేడాది కంటే మూడు రెట్ల వరకు పెరిగాయి. ఇది ఫోన్ తయారీదారులకు పెద్ద సవాల్. దీంతో ధరలు పెంచాలా? లేక స్పెసిఫికేషన్స్ తగ్గించాలా? అనే పరిస్థితి నెలకొంది'' అని కార్ల్‌పై పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు మొబైల్ ధరలను 30% లేదా అంతకంటే ఎక్కువ పెంచాల్సి రావచ్చని కార్ల్ పై అభిప్రాయపడ్డారు. లేదంటే స్పెసిఫికేషన్స్‌ను తగ్గించాల్సి ఉంటుందనన్నారు. ముఖ్యంగా బడ్జెట్, మిడ్‌రేంజ్ స్మార్ట్‌ఫోన్లు ఎక్కువగా ప్రభావితం అవుతాయన్నారు. కొన్ని మోడళ్లు మార్కెట్‌లో కనిపించకుండా పోవచ్చన్నారు. ఇందుకు నథింగ్ కూడా మినహాయింపు కాదన్నారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో విడుదలయ్యే నథింగ్ ఫోన్ ధరలు కూడా పెరుగుతాయని స్పష్టంచేశారు. స్పెసిఫికేషన్లకు బదులు యూజర్ ఎక్స్‌పీరియన్స్, డిజైన్‌పై తాము దృష్టిపెడతామని పేర్కొన్నారు. 2026లో స్పెక్స్ రేసు పోయి.. డిజైన్, ఎక్స్‌పీరియన్స్‌పై దృష్టి సారించాల్సిన పరిస్థితులు మొదలవుతాయని అభిప్రాయపడ్డారు.

# రాణించిన ఐటీ స్టాక్స్..

## లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మార్కెట్ అంచనాలను మించి ఇన్ఫోసిస్ మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం, భవిష్యత్ అంచనాలను కూడా పెంచడంతో ఐటీ స్టాక్స్‌లో ర్యాలీ కనిపించింది. ఫార్మా, కన్జూమర్ డ్యూరబుల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఓ దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభాల్లోకి వెళ్లినా.. లాభాల స్వీకరణతో మోస్తరు లాభాలకే పరిమితమైంది. సెన్సెక్స్ ఉదయం 83,670.79 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,382.71) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,134.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 187.64 పాయింట్ల లాభంతో 83,570.35 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 28.75 పాయింట్ల లాభంతో 25,694.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.86గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్‌బీఐ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. ఎటెర్నల్, ఏషియన్ పెయింట్స్, బీఈఎల్, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4610 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# 'ఎక్స్' సేవలు డౌన్..

## నాలుగు రోజుల్లో ఇది రెండోసారి



ప్రముఖ మైక్రో బ్లాగింగ్ సైట్ 'ఎక్స్ (గతంలో ట్విటర్)' సేవల్లో అంతరాయం ఏర్పడింది. యూజర్లు తమ ఖాతాలను యాక్సెస్ చేయలేకపోతున్నారు. భారత్‌తో పాటు మరికొన్ని దేశాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. గత నాలుగు రోజుల వ్యవధిలో ఇలా జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. డౌన్‌డిటెక్టర్ పోర్టల్ ప్రకారం..దాదాపు రాత్రి 8గంటల నుంచి ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో వేలాది మంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దీనిపై 'ఎక్స్' అధికారికంగా స్పందించలేదు.

# ఫెడరల్ బ్యాంక్ లాభం రూ.1,041 కోట్లు

ప్రైవేటు రంగ ఫెడరల్ బ్యాంక్ డిసెంబరు త్రైమాసికంలో రూ.1041 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2024 25 ఇదే త్రైమాసిక లాభం రూ.955 కోట్ల కంటే ఇది 9% అధికం. వడ్డీయేతర ఆదాయం పెరగడమే ఇందుకు కారణమని బ్యాంక్ పేర్కొంది. నికర వడ్డీ ఆదాయం 9% పెరిగి రూ.2653 కోట్లకు, వడ్డీయేతర ఆదాయం 20% అధికమై రూ.1100 కోట్లకు చేరినట్లు వివరించింది. నికర వడ్డీ మార్జిన్ 0.07% వృద్ధితో 3.18 శాతానికి చేరినట్లు వెల్లడించింది. స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 1.95% నుంచి 1.72 శాతానికి మెరుగయ్యాయని.. కొత్తగా ఒత్తిడికి గురవుతున్న రుణ ఆస్తులు రూ.579 కోట్ల నుంచి రూ.435 కోట్లకు పరిమితమైనట్లు బ్యాంక్ సీఈఓ కె.వి.ఎస్.మణియన్ తెలిపారు. పన్ను లేకుండా, నిరర్థక ఆస్తులకు కేటాయింపులు రూ.292 కోట్ల నుంచి రూ.332 కోట్లకు పెరిగాయని వివరించారు. ఏజియస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఫెడరల్ బ్యాంక్ వాటా 26% నుంచి 30 శాతానికి పెరిగింది. ఇందుకోసం ఆ సంస్థలో 3.2 కోట్ల షేర్లను, ఒక్కోటి రూ.30.45 చొప్పున కొనుగోలు చేసినట్లు బ్యాంక్ తెలిపింది.

# దెయ్యాలు - హారర్ కథలంటే భయం



'ది రాజాసాబ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి దక్కుతున్న ప్రశంసలు తనకెంతో ఆనందాన్నిస్తోంది అంది నటి నిధి అగర్వాల్. ఈ సినిమా కోసం తామంతా మూడేళ్లు కష్టపడ్డామని.. ఆ కష్టానికి ప్రేక్షకులు మంచి ఫలితాన్ని ఇచ్చారని.. ఆరంభంలో దీనికి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ఇప్పుడు ప్రతిఒక్కరూ సినిమాని ఆస్వాదిస్తున్నారని తెలిపింది. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మారుతి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇది ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తున్న నేపథ్యంలో నిధి అగర్వాల్ బుధవారం విలేకర్లతో ముచ్చటించింది.

"దర్శకుడు మారుతి నాకీ కథ వినిపించినప్పుడే ఇది కచ్చితంగా ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుందని అర్థమైంది. అన్ని తాంత్రిక విద్యలు తెలిసి.. సైకలాజికల్‌గా మైండ్ గేమ్స్ ఆడే ఓ దుష్టశక్తిని హీరో దైవికంగా ఎలా ఎదుర్కొన్నాడన్నది మారుతి కొత్తగా చూపించారు. స్క్రిప్ట్ విన్నప్పుడు నాకదే వినూత్నంగా అనిపించింది. దీనికి ముందు నేను చేసిన 'హరి హర వీరమల్లు'లో రాకుమారిగా నటించా. ఈ సినిమాలో బెస్సీ అనే నన్ పాత్ర పోషించా. ఈ పాత్రని నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేశా. అయితే ఒకే సమయంలో అటు పవన్ కల్యాణ్ చిత్రానికి.. ఇటు ప్రభాస్ సినిమాకి పని చేయాల్సి రావడం వల్ల నాకు సరైన నిద్ర కూడా ఉండేది కాదు. ఆ టైమ్‌లో 'రాజాసాబ్' బృందం నాకెంతో సహకరించింది. సెట్‌లో నన్ను బాగా చూసుకునేవాళ్లు. అందుకే ప్రభాస్ కూడా ప్రీరిలీజ్ వేడుకలో 'నిధి అగర్వాల్ అంటే సెట్‌లో అందరికీ ఇష్టమ'ని చెప్పారు".

"ఓ నిర్మాతకు ఎంతో ప్యాషన్ ఉంటేనే ఇంత భారీ బడ్జెట్ సినిమాని నిర్మించడం సాధ్యమవుతుంది. దీనికోసం టి.జి. విశ్వప్రసాద్ ఎక్కడా రాజీ పడలేదు".

"నాకు దెయ్యాలు, హారర్ కథలంటే భయం. అందుకే రాత్రి నిద్రపోయేటప్పుడు లైట్స్ వేసుకుని, హనుమాన్ చాలీసా లూప్‌లో వింటూ నిద్రపోతా. ప్రస్తుతం నేను తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నా. హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తున్నా. తెలుగులో బిజీగా ఉండటం వల్ల హైదరాబాద్‌లోనే ఇల్లు తీసుకున్నా. నేనెక్కడికి వెళ్లినా నాది తెలుగు సినిమా అనే చెప్పుకుంటాను".





## హిందీలో మాట్లాడాలా.. ఇది మహారాష్ట్ర భాయ్: ఆమిర్ ఖాన్



తాజాగా జరిగిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసిన ఆమిర్ ఖాన్ (Aamir Khan) మీడియాతో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఓ విలేకరి హిందీలో మాట్లాడాలని కోరగా.. ఆమిర్ సమాధానమిచ్చారు. మరాఠీ వర్సెస్ హిందీ భాషపై చర్చ వేళ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

అందరూ ఓటు వేయాలని ఆమిర్ మరాఠీలో చెబుతుండగా.. ఓ రిపోర్టర్ హిందీలో చెప్పాలని కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'హిందీలో మాట్లాడాలా.. ఇది మహారాష్ట్ర భాయ్' అన్నారు. వెంటనే ఆ రిపోర్టర్ ఈ లైవ్ దిల్లీలో కూడా ప్రసారమవుతుంది సర్ అని చెప్పారు. దానికి ఆమిర్.. 'ఓహ్.. దిల్లీ దాకా వెళ్తుందా.. చాలా ఏర్పాట్లు చేశారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు. ఈ వీడియోను కొందరు నెటిజన్‌లు షేర్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయన వ్యంగ్యంగా సమాధానమిచ్చారని అంటున్నారు.


2025 ఏప్రిల్‌లో మహారాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో హిందీని మూడో భాషగా చేర్చాలని నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి మరాఠీ వర్సెస్ హిందీ భాషపై చర్చ ప్రారంభమైంది. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ చర్చ మాత్రం కొనసాగుతూనే ఉంది. ఇటీవల ఓ కార్యక్రమంలో నటి కాజోల్ కూడా హిందీలో మాట్లాడడానికి నిరాకరించడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. 'నేను హిందీలో మాట్లాడాలా.. అర్థం చేసుకునేవారు అర్థం చేసుకోండి. నేను మరాఠీలోనే మాట్లాడతాను' అని ఆమె అనడంతో కొన్ని రోజులు వార్తల్లో నిలిచారు.

## అఫీషియల్.. ఎన్టీఆర్ 'డ్రాగన్'లో బాలీవుడ్ అగ్ర నటుడు



ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. 'డ్రాగన్'గా (Dragon) ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమాను (NTR 31) అధికారికంగా ప్రకటించిన నాటినుంచి అభిమానులు దీని అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో బాలీవుడ్ అగ్ర నటుడు అనిల్‌కపూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు వాటిని ధ్రువీకరిస్తూ అనిల్‌కపూర్ ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు.

డ్రాగన్ పోస్టర్‌ను పంచుకున్న ఆయన 'ఒక సినిమా వచ్చేసింది మరో రెండు లైనప్‌లో ఉన్నాయి' అని తెలిపారు (Dragon Update). ఎన్టీఆర్‌తో కలిసి అనిల్ కపూర్ నటిస్తోన్న రెండో చిత్రమిది. గతంలో వీరిద్దరూ 'వార్ 2'లో నటించారు. అలాగే, సందీప్ రెడ్డి వంగా 'యానిమల్' తర్వాత రెండోసారి దక్షిణాది దర్శకుడి చిత్రంలో అనిల్ నటిస్తున్నారు. అయితే ఆయన ఏ పాత్రలో కనిపిస్తారన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తోన్న చిత్రమిది. ఎన్టీఆర్ సరసన ఇందులో రుక్మిణీ వసంత్ (Rukmini vasanth) నటిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో తారక్ మునుపెన్నడూ చేయని మాస్ పాత్రలో.. విభిన్నమైన లుక్‌తో కనిపించనున్నారు.



## రిజెక్ట్ చేశాకే తెలిసొచ్చింది.. చాలా బాధపడ్డా.. ఒంటరిగా..



కింగ్ షారూఖ్ ఖాన్ కూతురు సుహానా 'ద ఆర్చీస్' మూవీతో సినీప్రయాణాన్ని ప్రారంభించింది. ఇప్పుడేకంగా తండ్రితో కలిసి నటించబోతోంది. షారూఖ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కింగ్ చిత్రంలో సుహానా కీలక పాత్ర పోషిస్తోంది. అయితే చిన్నప్పుడు యాక్టింగ్ అంటే ఆసక్తే ఉండేది కాదని, రానురానూ తన ఆలోచన మారిందని చెప్తోంది.

ఒంటరిగా ఏడ్చా..

తాజాగా ఓ ఇంటర్వ్యూలో సుహానా మాట్లాడుతూ.. చిన్నప్పుడు స్కూల్‌లో నాటకాల్లో పాల్గొనాలంటే అస్సలు ఇంట్రస్ట్ ఉండేది కాదు. కానీ, తర్వాత సడన్‌గా నాకు దానిపై ఆసక్తి పెరిగింది. ఓసారి స్కూల్‌లో వేయబోయే ఒక నాటకం కోసం ఆడిషన్ ఇచ్చాను, కానీ నేను కోరుకున్న పాత్రలో నన్ను సెలక్ట్ చేయలేదు. ప్రాధాన్యత లేని పాత్ర ఇచ్చారు. చాలా బాధపడ్డాను. గదిలో ఒంటరిగా కూర్చుని ఏడ్చాను.

కింగ్ సినిమాలో..

అప్పుడు నాకు యాక్టింగ్‌పై ఎంత ఇష్టం ఉందనేది తెలిసింది. స్టేజీపై పర్ఫామ్ చేస్తుంటే ఆ కిక్కే వేరు. ఆ ప్యాషన్ ఇప్పటికీ నన్ను ముందుకు నడిపిస్తోంది అని చెప్పుకొచ్చింది. కింగ్ సినిమా విషయానికి వస్తే.. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా షారూఖ్ కూతురు సుహానా కీలక పాత్ర పోషిస్తోంది. దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తోంది. 'కింగ్' షారూఖ్‌తో దీపికా నటిస్తున్న ఆరో సినిమా కావడం విశేషం! గతంలో వీరిద్దరూ ఓం శాంతి ఓం, చెన్నై ఎక్స్‌ప్రెస్, హ్యాపీ న్యూ ఇయర్, పఠాన్, జవాన్ సినిమాల్లో కలిసి నటించారు.

## ఓటీటీలోకి 'శంబాల'.. మిస్టిక్ థ్రిల్లర్ మూవీ స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల' . 2025 డిసెంబరులో బాక్సాఫీసు వద్ద సందడి చేసిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. 'ఆహా'లో ఈనెల నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'ఆహా గోల్డ్' సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారు ఒక రోజు ముందుగా చూసే అవకాశం ఉందని సదరు సంస్థ సోషల్ మీడియాలో ప్రకటించింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్.

సినిమా కథేంటంటే?: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పూనుకుంటుంటారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.




## పూరి-సేతుపతి సినిమా టైటిలిదే.. ఫస్ట్ లుక్ పోస్టర్ చూశారా!

విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్‌ను తాజాగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'స్లమ్ డాగ్' అనే పేరు ఖరారు చేశారు. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక . టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఆసక్తికర లుక్‌లో కనిపించారు. చేతిలో కత్తి పట్టుకొని కళ్లజోడుతో పవర్‌ఫుల్‌గా ఉన్నారు.ఈ పోస్టర్‌ను పంచుకున్న టీమ్ ఆసక్తికర క్యాప్షన్‌ను షేర్ చేసింది. 'మురికివాడల నుంచి ఎవరూ తట్టుకోలేని తుపాను వస్తుంది.. అది చాలా భయంకరంగా ఉంటుంది' అనే క్యాప్షన్ ఇందులో విజయ్ పాత్ర తీరును తెలిపేలా ఉంది. ఎన్నో రోజులుగా ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ వినిపించాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ 'స్లమ్ డాగ్'ను అధికారికంగా ప్రకటించారు.



# లక్ష్యసేన్ ఓటమి



ఇండియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. స్టార్ షట్లర్ లక్ష్యసేన్‌కు క్వార్టర్‌ఫైనల్లో చుక్కెదురైంది. శుక్రవారం పురుషుల సింగిల్స్ పోరులో లక్ష్యసేన్ 2117, 1321, 1821తో లిన్ చున్ (చైనీస్ తైపీ) చేతిలో పరాజయం చవిచూశాడు. ప్రిక్వార్టర్‌స్‌లో కిదాంబి శ్రీకాంత్ 1421, 2117, 1721తో క్రిస్టో పొపోవ్ (ఫ్రాన్స్) చేతిలో, హెచ్.ఎస్.ప్రణయ్ 2118, 1921, 1421తో లో కీన్ యు (సింగపూర్) చేతిలో ఓటమి పాలయ్యారు. టైటిల్ ఫేవరెట్ సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి జోడీ కూడా టోర్నీ నుంచి నిష్క్రమించింది. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్‌స్‌లో సాత్విక్ చిరాగ్ జోడీ 2725, 2123, 1921తో హిరోకి మిదొరికవా కొహె యమషిత (జపాన్) జంట చేతిలో పోరాడి ఓడింది. మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్‌స్‌లో గాయత్రి గోపీచంద్ ట్రీసా జాలీ జోడీ 2220, 2224, 2123తో లీ యిజింగ్ లూ షుమిన్ (చైనా) జంట చేతిలో పరాజయం చవిచూసింది.

### ఇక్కడెలా నిర్వహిస్తారు?: బ్లిక్‌ఫెల్డ్

ఇండియా ఓపెన్‌కు ఆతిథ్యమిస్తున్న ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలోని పరిస్థితుల పట్ల మియా బ్లిక్‌ఫెల్డ్ (డెన్మార్క్) మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. స్టేడియంలోని పరిస్థితులు ఆమోదయోగ్యం కావని.. అత్యంత దారుణంగా ఉన్నాయని విమర్శించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాది ఆగస్టులో ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. "భారత్‌లో గడిచిన కొన్ని రోజులు ఊహించిన దానికంటే కఠినంగా ఉన్నాయి. అత్యంత దారుణమైన పరిస్థితులు ఎదుర్కోడానికి మానసికంగా సిద్ధపడే వచ్చాను. కానీ ఇక్కడి వాతావరణం ఏమాత్రం బాగాలేదు. కోర్టు లోపల, బయట క్రీడాకారుల ఏకాగ్రత కష్టంగా మారుతోంది. అందరూ తీవ్ర ఒత్తిడి, అసహనానికి లోనవుతున్నారు" అని సామాజిక మాధ్యమం వేదికగా బ్లిక్‌ఫెల్డ్ వ్యాఖ్యానించింది. ఇండోర్ స్టేడియం గ్యాలరీలో కోతులు కనిపించడం.. పక్షుల రెట్టల వల్ల ఆటకు అంతరాయం కలగడంతో నిర్వహణపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై స్పందించిన బీడబ్ల్యూఎఫ్.. పాత వేదిక కంటే ఇందిరా గాంధీ స్టేడియం మెరుగైనదని పేర్కొంది. చలి వాతావరణం వల్ల కొన్ని సవాళ్లు ఎదురయ్యాయని తెలిపింది. ఆగస్టు వరకు లోపాలను సరిదిద్ది, మెరుగైన వసతుల

# బౌలింగ్ మారకపోతే..



న్యూజిలాండ్‌తో స్వదేశంలో గత సిరీస్ (టెస్టు)లో ఘోరంగా విఫలమైంది టీమ్‌ఇండియా. మూడు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. ఆ సిరీస్‌కు ప్రతీకారంగా ఈసారి వన్డే, టీ20 సిరీస్‌లను గెలుచుకోవాలని పట్టుదలగా ఉంది. కానీ.. భారత బౌలింగ్ భయపెడుతోంది. తొలి రెండు వన్డేల్లో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయడంలో మన బౌలర్లు విఫలమయ్యారు. ప్రధానంగా స్పిన్నర్లు. మధ్య ఓవర్లలో స్వేచ్ఛగా పరుగులు సాధిస్తోన్న కివీస్ బ్యాటర్లు తమ జట్టుపై ఎలాంటి ఒత్తిడి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ప్రధాన స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ బౌలింగ్‌లో వారి బ్యాటింగ్ వ్యూహాత్మకంగా సాగుతోంది. డరిల్ మిచెల్ ముందుకు వస్తూ బంతి స్పిన్ కాకముందే దాడికి దిగుతున్నాడు. అతడి బంతులను డరిల్‌తో పాటు ఇతర బ్యాటర్లు అలవోకగా స్వీప్ చేస్తూ పరుగులు రాబట్టారు. కుల్‌దీప్ మాత్రమే కాదు.. మిగతా స్పిన్నర్లు ఎలాంటి ప్రభావం చూపలేకపోయారు. రెండు వన్డేల్లో కలిపి భారత స్పిన్నర్లు తీసింది రెండే వికెట్లు. ఆ రెండు కుల్‌దీప్ ఖాతాలో చేరాయి. బ్యాటర్లను కట్టడి చేస్తున్నప్పటికీ రవీంద్ర జడేజా వికెట్లు పడగొట్టడంలో రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. తొలి మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా కోటా పూర్తిచేయలేదు. రెండో మ్యాచ్‌లో అతడి స్థానంలో ఆడిన నితీశ్ కుమార్ రెడ్డి కేవలం రెండు ఓవర్లే బౌలింగ్ చేశాడు. ఇక్కడ పరిస్థితులపై పెద్దగా అనుభవం లేని కివీస్ స్పిన్నర్లే మెరుగైన ప్రదర్శన చేశారు. సిరీస్‌లో నిర్ణయాత్మక వన్డేకు వేదికైన ఇండోర్ బ్యాటింగ్‌కు అనుకూలం. బౌలర్లు క్రమశిక్షణ తప్పితే బంతి బౌండరీలో దర్శనమివ్వడం ఖాయం. ఇక్కడ వికెట్లకు నేరుగా బంతులేస్తూ.. లెంగ్త్‌లో వైవిధ్యంతో బ్యాటర్లను కట్టడి చేయాలి. మరి ఈ మ్యాచ్‌కు భారత్ ఎలాంటి వ్యూహంతో బరిలో దిగుతుందన్నది ఆసక్తికరం. నితీశ్ కుమార్ స్థానంలో ఆఫ్‌స్పిన్ వేయగల ఆయుష్ బదోనిని తుది జట్టులోకి తెచ్చే అవకాశాలు లేకపోలేదు. పిచ్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ సీమర్ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించొచ్చు. ఏదేమైనా ఈ మ్యాచ్‌లో బౌలింగే భారత్ విజయంలో కీలకపాత్ర పోషించబోతోంది.

# కెరీర్ గ్రాండ్‌స్లామ్‌పై ఆ ఇద్దరి కన్ను



కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్), ఇగా స్వైటెక్ (పోలెండ్).. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్లో ఓ లక్ష్యంతో బరిలో దిగుతున్నారు. ఆదివారం ఆరంభమయ్యే ఈ టోర్నీలో విజేతగా నిలిచి కెరీర్ గ్రాండ్‌స్లామ్‌ను పూర్తి చేయాలని ఈ ఇద్దరు స్టార్లు పట్టుదలతో ఉన్నారు. ఇప్పటిదాకా ఆరు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన అల్కరాస్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్ మాత్రమే దక్కలేదు. 2024, 2025లతో అతడు క్వార్టర్‌ఫైనల్‌స్‌లోనే ఓడాడు. ఈసారి అతడు ఎలా ఆడతాడనేది ఆసక్తికరం. గత రెండేళ్లుగా ఆస్ట్రేలియన్ ఓపెన్లో విజేతగా ఉన్న యానిక్ సినర్ నుంచి అతడికి గట్టిపోటీ తప్పదు. గతేడాది సినర్‌అల్కరాస్ మధ్య పోరాటాలు అభిమానులను ఎంతో అలరించాయి. 2025లో చెరో రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గారు వీళ్లు. ఈ సీజన్ తొలి టోర్నీలోనూ మరోసారి ఈ స్టార్ల మధ్య హోరాహోరీ పోటీని చూడొచ్చు. మరోవైపు ఆరు టైటిళ్లు సాధించిన ఇగా స్వైటెక్‌దీ ఇదే కథ. ఆస్ట్రేలియన్ ఓపెన్లో ఆమె 2022, 2025లో సెమీఫైనల్ దాకా వచ్చింది. ఈసారి గెలిస్తే కెరీర్ గ్రాండ్‌స్లామ్‌ను సొంతం చేసుకుంటుంది.

# ఆర్సీబీ హ్యాట్రిక్



## గుజరాత్‌పై గెలుపు
## విజృంభించిన శ్రేయాంక, లారెన్
## మెరిసిన రాధ, రిచా

డబ్ల్యూపీఎల్ 4లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలుపు హ్యాట్రిక్ కొట్టింది. శుక్రవారం గుజరాత్ జెయింట్స్‌ను 32 పరుగుల తేడాతో ఓడించి సీజన్లో వరుసగా మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మొదట బెంగళూరు 7 వికెట్లకు 182 పరుగులు చేసింది. రాధ యాదవ్ (66; 47 బంతుల్లో 6×4, 3×6) టాప్ స్కోరర్. రిచా ఘోష్ (44; 28 బంతుల్లో 4×4, 2×6), నదైన్ డిక్లెర్క్ (26; 12 బంతుల్లో 2×4, 2×6) కీలక ఇన్నింగ్స్ ఆడారు. శ్రేయాంక పాటిల్ (5/23), లారెన్ బెల్ (3/29) విజృంభించడంతో ఛేదనలో గుజరాత్ 18.5 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. భార్తీ ఫుల్మాలి (39; 20 బంతుల్లో 3×4, 3×6) టాప్ స్కోరర్. 4 మ్యాచ్‌లు ఆడిన గుజరాత్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. శ్రేయాంక, లారెన్ ధాటికి..: ఛేదనలో గుజరాత్ బాగానే మొదలుపెట్టింది. 3.4 ఓవర్లకు 34/0తో శుభారంభమే చేసింది. ఆ తర్వాత ఆ జట్టు ఇన్నింగ్స్ కుదుపునకు లోనైంది. సోఫి డివైన్ (8)ను ఔట్ చేసిన అరుంధతి.. ఆర్సీబీకి బ్రేక్ ఇచ్చింది. కుదురుకున్న బెత్ మూనీ (27; 14 బంతుల్లో 4×4, 1×6), కనిక (16) స్వల్ప వ్యవధిలో ఔటైపోవడంతో గుజరాత్‌పై ఒత్తిడి పెరిగింది. దీనికి తోడు కెప్టెన్ ఆష్లీ గార్డ్‌నర్ (3), జార్జియా వేర్‌హామ్ (13) వెనుదిరగడంతో గుజరాత్ 10.4 ఓవర్లకు 70/5తో ఓటమి దిశగా పయనించింది. సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిన స్థితిలో భార్తీ ఫుల్మాలి ఎదురుదాడి చేసింది. అరుంధతి బౌలింగ్‌లో ఓ సిక్స్ అందుకున్న ఆమె.. లిన్సీ స్మిత్ బౌలింగ్‌లో రెండు బంతులను స్టాండ్స్‌లోకి కొట్టింది. సమీకరణం 5 ఓవర్లలో 61 పరుగులుగా మారింది. భార్తీ జోరు చూస్తే ఆర్సీబీకి ఈ సీజన్లో తొలి ఓటమి తప్పదేమో అనిపించింది. కానీ 16వ ఓవర్లో కాష్వీ (18)ని ఔట్ చేసిన శ్రేయాంక.. గుజరాత్‌ను దెబ్బ కొట్టింది. ఆ తర్వాత జోరు మీద ఉన్న భార్తీని లారెన్ బెల్ ఓ స్లో బంతితో బోల్తా కొట్టించడంతో గుజరాత్‌కు దారులు మూసుకుపోయాయి. తనుజ (21)తో పాటు రేణుక (2)ను ఔట్ చేసిన శ్రేయాంక.. గుజరాత్ ఇన్నింగ్స్‌కు తెరదించడమే కాక.. అయిదు వికెట్ల ఘనత సాధించింది. నిలిచిన రాధ, రిచా: 5.3 ఓవర్లకు 43 పరుగులకే 4 వికెట్లు! ఆరంభంలో బెంగళూరు ఇన్నింగ్స్ సాగిన తీరు ఇది. పవర్ ప్లేలోపే నాలుగు కీలక వికెట్లు చేజార్చుకున్న ఆర్సీబీ ఆరంభంలోనే ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఒక దశలో 26/0తో మెరుగ్గానే ఆరంభించిన ఆ జట్టు.. ఆ తర్వాత తడబడింది. గత మ్యాచ్‌లో రాణించిన గ్రేస్ హారిస్ (17) తొలి వికెట్ రూపంలో ఔట్ కాగా.. తర్వాత హేమలత (4) ఆమెను అనుసరించింది. ఈ రెండు వికెట్లు కాష్వీ గౌతమ్ (2/42) ఖాతాలో చేరాయి. పతనం అక్కడితో ఆగలేదు. కెప్టెన్ స్మృతి మంధాన (4)తో పాటు గౌతమి నాయక్ (9) వికెట్లు పడిపోయాయి. ఈ స్థితిలో బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుగా వచ్చిన రాధ యాదవ్ అదరగొట్టింది. రిచా ఘోష్‌తో కలిసి ఇన్నింగ్స్ నిలబెట్టింది. ఈ జంట ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగి పరుగులు రాబట్టింది. వేర్‌హామ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్‌తో రాధ మొదలుపెడితే.. తర్వాత రిచా అందుకుంది. 13 ఓవర్లకు 108/4తో ఆర్సీబీ మెరుగైన స్థితిలో నిలిచింది. ఈ క్రమంలోనే రాధ 36 బంతుల్లో అర్ధసెంచరీ సాధించింది. అర్ధసెంచరీ ముంగిట రిచా వెనుదిరగడంతో ఇన్నింగ్స్ వేగం తగ్గింది. 18 ఓవర్లకు బెంగళూరు స్కోరు 5 వికెట్లకు 156 పరుగులే. ఈ స్థితిలో కాష్వీ వేసిన 19వ ఓవర్లో నదైన్ డిక్లెర్క్ చెలరేగింది. ఆమె 2 ఫోర్లు, 2 సిక్స్‌లు బాదడంతో బెంగళూరు ఊహించని స్కోరు చేసింది. ఆఖరి ఓవర్లో రాధ, డిక్లెర్క్ వికెట్లు కోల్పోయి ఆర్సీబీ 4 పరుగులే చేసింది. సోఫీ డివైన్ మూడు వికెట్లు పడగొట్టింది.

**బెంగళూరు ఇన్నింగ్స్.....:** గ్రేస్ హారిస్ ఎల్బీ (బి) కాష్వీ గౌతమ్ 17; స్మృతి (సి) రాజేశ్వరి (బి) రేణుక 5; హేమలత (సి) శివాని (బి) కాష్వీ గౌతమ్ 4; గౌతమి ఎల్బీ (బి) డివైన్ 9; రాధ యాదవ్ (సి) వేర్‌హామ్ (బి) డివైన్ 66; రిచా (సి) గార్డ్‌నర్ (బి) వేర్‌హామ్ 44; డిక్లెర్క్ (సి) రాజేశ్వరి (బి) డివైన్ 26; అరుంధతి నాటౌట్ 2; శ్రేయాంక నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 9 మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 182; వికెట్ల పతనం: 126, 233, 339, 443, 5148, 6179, 7180; బౌలింగ్: రేణుక 40411; కాష్వీ గౌతమ్ 40422; ఆష్లీ గార్డ్‌నర్ 40320; సోఫి డివైన్ 40313; జార్జియా వేర్‌హామ్ 40351

**గుజరాత్ ఇన్నింగ్స్.....:** బెత్ మూనీ ఎల్బీ (బి) శ్రేయాంక 27; సోఫి డివైన్ (సి) అండ్ (బి) అరుంధతి 8; కనిక ఎల్బీ (బి) శ్రేయాంక 16; ఆష్లీ గార్డ్‌నర్ (సి) రిచా (బి) బెల్ 3; జార్జియా వేర్‌హామ్ (సి) రాధ (బి) డిక్లెర్క్ 13; భార్తీ (సి) హారిస్ (బి) బెల్ 39; కాష్వీ గౌతమ్ (సి) హారిస్ (బి) బెల్ 18; తనూజ కన్వర్ (సి) మంధాన (బి) శ్రేయాంక 21; శివాని సింగ్ (సి) అరుంధతి (బి) బెల్ 0; రాజేశ్వరి గైక్వాడ్ నాటౌట్ 0; రేణుక సింగ్ (సి) అరుంధతి (బి) శ్రేయాంక 2; ఎక్స్‌ట్రాలు 3 మొత్తం: (18.5 ఓవర్లలో ఆలౌట్) 150; వికెట్ల పతనం: 134, 238, 346, 463, 570, 6126, 7139, 839, 9148; బౌలింగ్: లారెన్ బెల్ 40293, లిన్సీ స్మిత్ 20270, అరుంధతి రెడ్డి 40311, శ్రేయాంక పాటిల్ 3.50235, నదైన్ డిక్లెర్క్ 30301, రాధ యాదవ్ 2090

### ––హర్లీన్ మెరుపులతో... యూపీ బోణీ ల

నవీ ముంబయి: మహిళల ప్రిమియర్ లీగ్‌లో యూపీ వారియర్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. దిల్లీతో మ్యాచ్‌లో చక్కగా బ్యాటింగ్ చేస్తున్న సమయంలో టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయం కారణంగా రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరగాల్సి వచ్చిన హర్లీన్ డియోల్.. గురువారం ముంబయితో మ్యాచ్‌లో అద్భుతంగా ఆడింది. 39 బంతుల్లో 64 పరుగులు చేసి టోర్నీలో జట్టుకు తొలి విజయాన్నందించింది. ఆమెకు తోడు ట్రయాన్ (11 బంతుల్లో 27) మెరవడంతో యూపీ వారియర్స్ 162 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. యూపీ ఓపెనర్లు మెగ్ లానింగ్ (26 బంతుల్లో 25), కిరణ్ నవ్‌గిరె (12 బంతుల్లో 10) మరోసారి విఫలమయ్యారు. అంతకుముందు నాట్ సీవర్ బ్రంట్ (43 బంతుల్లో 65) అర్ధసెంచరీతో ముంబయి 20 ఓవర్లలో 5 వికెట్లకు 161 పరుగులు సాధించింది. తొలి 10 ఓవర్లలో ఆ జట్టు 54 పరుగులు మాత్రమే చేసింది. నాట్ సీవర్‌కు తోడు నికోలా కేరీ (32) చివర్లో బ్యాట్ ఝుళిపించడంతో ఆఖరి పది ఓవర్లలో ఆ జట్టు 107

# భారత్ జోరుకు బంగ్లా నిలిచేనా..

**––అండర్-19 వన్డే ప్రపంచకప్**
**––మధ్యాహ్నం 1 నుంచి**

బులవాయో: అండర్ 19 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు మరో సమరానికి సిద్ధమైంది. శనివారం జరిగే గ్రూప్‌బి పోరులో బంగ్లాదేశ్‌తో ఆయుష్ మాత్రే బృందం తలపడనుంది. జోరు మీదున్న అయిదుసార్లు ఛాంపియన్ భారత్‌ను నిలవరించడం బంగ్లాకు తేలికేం కాదు. తొలి మ్యాచ్‌లో అమెరికాపై విజృంభించిన పేసర్ హెనిల్ పటేల్ మరోసారి సత్తా చాటితే బంగ్లాకు కష్టమే. మొదటి మ్యాచ్‌లో విఫలమైన సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ బంగ్లాపై ఎలా ఆడతాడో చూడాలి. అతడికి తోడు ఆయుష్ మాత్రే, ఆరోన్ జార్జి, అభిజ్ఞాన్ కుందు రాణిస్తే టీమ్‌ఇండియాకు తిరుగుండదు. హెనిల్ పటేల్, అంబ్రిష్, కిలాన్ పటేల్, మహ్మద్ ఇనాన్ లాంటి ప్రతిభావంతులతో భారత బౌలింగ్ లైనప్ బలంగా ఉంది. మరోవైపు బంగ్లాదేశ్ బ్యాటింగ్‌లో కెప్టెన్ అజీజుల్ హకీమ్, వైస్ కెప్టెన్ జావద్ అబ్రార్‌పైనే ఆధారపడుతుంది. ఈ జంట గత టోర్నీలో 1000కి పైగా పరుగులు చేసింది. కలామ్ సిద్ధిఖి కూడా ప్రమాదకర బ్యాటరే. పేస్‌కు అనుకూలమైన జింబాబ్వే పిచ్‌లపై ఇక్బాల్ హుస్సేన్, అల్ ఫహాద్‌లు భారత బ్యాటర్లకు సమస్యలు సృష్టించే అవకాశం లేకపోలేదు. గత అండర్ 19 ప్రపంచకప్ నుంచి ఇక్బాల్ 45.. ఫహాద్ 43 వికెట్లు తీసి జోరు మీదున్నారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ సమీన్ బషీర్ కూడా ప్రతిభావంతుడే. భారత బ్యాటర్లు వీరిని అడ్డుకోవాల్సి ఉంది.

**––విజృంభించిన హెనిల్**
**––భారత్ బోణీ**



బులవాయో: పేసర్ హెనిల్ పటేల్ (5/16) విజృంభించడంతో వన్డే ప్రపంచకప్‌లో భారత్ బోణీ కొట్టింది. గురువారం జరిగిన గ్రూప్‌బి తొలి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో అమెరికాను చిత్తు చేసింది. ఈ వర్ష ప్రభావిత మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన అమెరికా.. హెనిల్ పటేల్ ధాటికి 35.2 ఓవర్లలో 107 పరుగులకే కుప్పకూలింది. రెండో ఓవర్లోనే వికెట్ చేజార్చుకున్న అమెరికా.. తర్వాత 39/5తో కష్టాల్లో పడింది. ఆ తర్వాత 69/5తో కాస్త కోలుకున్నా.. మళ్లీ తడబడింది. నీతీష్ సుధిని (36) నిలిచి స్కోరును 100 దాటించాడు. అతడు ఆఖరి వికెట్ రూపంలో ఔటయ్యాడు. అదింత్ (18), సాహిల్ (16), అర్జున్ (16) రెండంకెల స్కోరు చేశారు. దీపేశ్, అంబ్రిష్, ఖిలాన్, సూర్యవంశీ తలో వికెట్ తీశారు. వర్షం కారణంగా లక్ష్యాన్ని 37 ఓవర్లలో 96కు కుదించగా.. భారత్ 17.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అభిజ్ఞాన్ కుందు (42 నాటౌట్) రాణించాడు. స్వల్ప ఛేదనలో భారత్ కూడా 25/3తో తడబడింది. సూర్యవంశీ (2), వేదాంత్ త్రివేది (2), ఆయుష్ మాత్రే (19) నిలవలేకపోయారు. ఈ స్థితితో అభిజ్ఞాన్, విహాన్ (18) జట్టును విజయం దిశగా తీసుకెళ్లారు. విహాన్ వెనుదిరిగినా.. కనిష్క్ (10 నాటౌట్)తో కలిసి అభిజ్ఞాన్ పని పూర్తి చేశాడు. అమెరికా బౌలర్లలో రిత్విక్ అప్పిడి (2/24) ఆకట్టుకున్నాడు.

# ఆర్యన్.. భారత 92వ గ్రాండ్‌మాస్టర్



చెస్‌లో భారత్ నుంచి మరో గ్రాండ్‌మాస్టర్ వచ్చాడు. దిల్లీకి చెందిన 21 ఏళ్ల ఆర్యన్ వర్ష్‌నే గ్రాండ్‌మాస్టర్ హోదా సొంతం చేసుకున్న భారత 92వ ఆటగాడిగా నిలిచాడు. అర్మేనియాలో అండ్రానిక్ మార్గరియాన్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా అతడు ఈ ఘనత సాధించాడు. టోర్నీలో 8వ రౌండ్లో అంబర్‌ట్‌సుమియన్‌తో గేమ్‌ను డ్రా చేసుకోవడంతో గ్రాండ్‌మాస్టర్‌కు అవసరమైన మూడో

# ఫైనల్లో విదర్భ, సౌరాష్ట్ర



విజయ్ హజారే దేశవాళీ వన్డే టోర్నీలో విదర్భ వరుసగా రెండోసారి ఫైనల్లో అడుగుపెట్టింది. ఆదివారం జరిగే ఫైనల్లో విదర్భతో సౌరాష్ట్ర తలపడనుంది. శుక్రవారం సౌరాష్ట్ర 9 వికెట్ల తేడాతో పంజాబ్‌ను చిత్తు చేసి తుది పోరుకు అర్హత పొందింది. మొదట పంజాబ్ నిర్ణీత 50 ఓవర్లలో 291 పరుగులకు ఆలౌటైంది. అన్మోల్‌ప్రీత్ సింగ్ (100) సెంచరీకి తోడు కెప్టెన్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (87) రాణించాడు. చేతన్ సకారియా నాలుగు వికెట్లు పడగొట్టాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విశ్వరాజ్ జడేజా (165 నాటౌట్; 127 బంతుల్లో 18×4, 3×6) అజేయ శతకంతో చెలరేగడంతో.. సౌరాష్ట్ర 39.3 ఓవర్లలో ఒకే వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ హార్విక్ దేశాయ్ (64), ప్రేరక్ మన్కడ్ (52 నాటౌట్) రాణించారు. గురువారం జరిగిన తొలి సెమీఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ కర్ణాటకను 6 వికెట్ల తేడాతో విదర్భ ఓడించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అమన్ మోఖడే (138) చెలరేగడంతో విదర్భ 281 పరుగుల లక్ష్యాన్ని 46.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. అంతకుముందు కర్ణాటక 49.4 ఓవర్లలో 280 పరుగులకు ఆలౌటైంది. కరుణ్ నాయర్ (76), క్రిష్ణన్ శ్రీజిత్ (54) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. దర్శన్ నల్కండే (5/48) విజృంభించాడు

# కోహ్లి 1547 రోజులు..



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి వన్డే ర్యాంకింగ్స్‌లో విషయంలో జరిగిన పొరపాటును అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సవరించింది. నాలుగేళ్ల తర్వాత అతడు వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్న సంగతి తెలిసిందే. ఆ వివరాలతో కూడిన వార్తలో.. నంబర్‌వన్ బ్యాటర్‌గా కోహ్లి 825 రోజులు పూర్తి చేసుకున్నాడని తొలుత పేర్కొంది. కానీ అతడు 1547 రోజులు ఆ స్థానంలో ఉన్నాడని గణాంక నిపుణులు తెలపడంతో సామాజిక మాధ్యమంలో ఐసీసీపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పును గుర్తించిన ఐసీసీ వెంటనే ఆ పోస్టును తొలగించి.. సవరించిన తర్వాత మళ్లీ పోస్ట్ చేసింది. అత్యధిక రోజులు నంబర్‌వన్‌గా కొనసాగిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లి మూడో స్థానంలో ఉన్నాడు. దిగ్గజ క్రికెటర్లు వివియన్ రిచర్డ్స్ (2,306), బ్రయాన్ లారా (2,079) అతడి కంటే ముందున్నారు.